PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 343 | విజయవాడ, గురువారం 13 జులై 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 13 July 2023 | Rs

ఇజ్రాయిల్ న్యాయవ్యవస్థపై దాడికి యత్నాలు

- నెతన్యాహు ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ప్రజల ఆందోళనలు

లోపలి పేజీలో..

8

స్పిన్ దెబ్బకు విండీస్ కుదేల్

- అశ్విన్ నాలుగు వికెట్లు
- వెస్టిండీస్ 137/8

భూమిలేని నిరుపేదలకు 54,129 ఎకరాలు

అసైన్డ్ భూముల యజమానులకు యాజమాన్య హక్కులు

- పోలవరం ముంపు, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఇంజినీరింగ్ విభాగం
- దళితుల శ్మశాన వాటికలకు 1,050 ఎకరాలు
- మంత్రిమండలి కీలక నిర్ణయాలు

మంత్రి మండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్‌మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు అసైన్డ్ భూములను పంపిణీ చేయాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా 54,129.45 ఎకరాలను 46,935 మంది పేద రైతులకు పంపిణీ చేసేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. లంక భూముల విషయంలో మూడు కేటగిరీల కింద 9,062 ఎకరాల రైతులకు అనుకూలంగా అసైన్‌మెంట్ పట్టాలు ఐదేళ్ల లీజుకు ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా 19,176 మంది రైతులకు మేలు జరగనుంది. మంత్రివర్గ నిర్ణయాలను రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మీడియాకు వెల్లడించారు. అసైన్డ్ భూములను కేటాయించి 20 ఏళ్లు పూర్తయ్యిందని, ఒరిజినల్ అసైన్డ్‌దారునికి హక్కులు అనుభవించేలా భూయాజమాన్య హక్కులను ఇచ్చేందుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ఒరిజనల్ అసైన్డ్ యజమాని చనిపోయి ఉంటే వారి కుటుంబ సభ్యులకు లీగల్‌హైర్ ద్వారా వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 22 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. గ్రామాల్లో కులవృత్తులు చేసుకునే వారికి ఇనామ్ భూములు ఇప్పటి వరకు నిషేధిత జాబితాలో ఉండేవని, వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసిందని తెలిపారు. ఫలితంగా 1,13,610 మంది రైతులకు ప్రయోజనం చేకూరేలా 1,68,603.71 ఎకరాల భూములు ఈ జాబితా నుంచి తొలగించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 2013కు ముందే వీరందరికీ రైత్వారీ పట్టాలిచ్చినప్పటికీ 2013 అనంతరం ఆయా భూములపై మళ్లీ ఆంక్షలు పెట్టారని, ఆంక్షలను తొలగిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1966 రెవెన్యూ గ్రామాల్లో ఎస్‌సిలకు శ్మశాన వాటికలకు స్థలాలు లేవని సర్వేలో తేలిందని, ఇందులో 1700 రెవెన్యూ గ్రామాల్లో వారికి అందుబాటులోని 1050.08 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. శ్మశానాలకు స్థలాల కేటాయించే అధికారం జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. మరో 266 రెవెన్యూ గ్రామాల్లో భూసేకరణ చేసి ప్రభుత్వం ఇవ్వనుందని వివరించారు. రాష్ట్ర విభజనకు ముందు ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ కింద గతంలో 16,213 ఎకరాలు పొందిన దళితులకు ఇది మేలు చేకూర్చుతుందని మంత్రివర్గం పేర్కొంది. ఫలితంగా మిగతా 7లో

12వ పిఆర్‌సి ఏర్పాటు

- కమిషనర్‌గా మన్మోహన్‌సింగ్
- ఏడాదిలోగా నివేదిక
- ఆర్థిక పరిస్థితి ఆధారంగానే సిఫార్సులు
- ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎట్టకేలకు 12వ వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పిఆర్‌సి కమిషనర్‌గా మాజీ సీనియర్ ఐఎఎస్ అధికారి డాక్టర్ మన్మోహన్‌సింగ్‌ను నియమించారు. కమిషన్ తన నివేదికను ఏడాది లోగా సమర్పించాలని కాలపరిమితి నిర్దేశించారు. ఆర్థికశాఖ నుంచి గత నెల 30న వచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

11వ పిఆర్‌సి కాలపరిమితి గత నెల్లోనే ముగిసిన నేపథ్యంలో 12వ పిఆర్‌సిపై తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్‌కు టిఒఆర్ (టర్మ్ ఆఫ్ రిఫరెన్సెస్) కూడా ఖరారు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారి సర్వీసు ఆధారంగా కల్పించాల్సిన పారితోషికాలు, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న, ఎయిడెడ్ సంస్థలు, విశ్వవిద్యాలయాల్లోని బోధనేతర సిబ్బంది, ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జెఎన్‌టియు, వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులు, ఫుల్‌టైమ్ కంటిజెంట్ ఉద్యోగులకు సంబంధించి కూడా సిఫార్సులు చేయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ ప్రయివేటు కళాశాలల్లో పనిచేస్తున్న బోధనా సిబ్బందికి సంబంధించి కమిషన్ సిఫార్సులు చేయవద్దని, జాతీయ జ్యుడీషియల్ వేతన కమిషన్ సిఫార్సుల ద్వారా వేతనాలు తీసుకుంటున్న హైయర్ జ్యుడీషియల్ సర్వీసులు, రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసు అధికారులకు సంబంధించి కూడా కమిషన్ సిఫార్సులు వద్దని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన కరువు భత్యం, కొత్త వేతనాలు, వేతనాల్లో కలపాల్సిన డిఎ వంటి అంశాలపై సిఫార్సులు చేయాల్సి ఉంటుంది. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌పైనా అధ్యయనం చేయాలని, ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన చర్యలపైనా సిఫార్సులు చేయాలని నిర్దేశించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ప్రత్యేక చెల్లింపులు, పరిహారాలు, ఇతర అలవెన్సులపైనా కమిషన్ సిఫార్సులు చేయాల్సి ఉంటుంది. నగదు రూపంలో, ఇతర రూపాల్లో చేయాల్సి చెల్లింపులపైనా కమిషన్ సిఫార్సులు చేయాలి.

పింఛనుదారులపైనా

పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చేయాల్సిన చెల్లింపులు, ప్రస్తుతం అమలు చేస్తున్న పింఛను విధానం, అందులో మార్పులు చేయాల్సిన అంశాలపైనా నివేదించాల్సి ఉంటుంది. ఉద్యోగ సంఘాలు, పాలనా శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలను కూడా పరిశీలించి సిఫార్సులు ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సంఖ్య, అందులో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలతో కూడా కమిషన్ అధ్యయనం చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కాగా కమిషన్ ఇచ్చే సిఫార్సులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకునే చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొనడం గమనార్హం. కమిషన్‌కు కావాల్సిన సమాచారాన్ని అన్ని శాఖల కార్యదర్శులు, హెచ్‌ఒడిలు సమర్పించాలని స్పష్టం చేసింది.

ఉక్రెయిన్‌కు సభ్యత్వంపై ఎటూ తేల్చని నాటో

- జిలెన్‌స్కీ చిటపటలు
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనే ప్రధానంగా చర్చ

యుసిసి అనవసరం!

- లా కమిషన్‌కు ఐద్వా మెమోరాండం

ఉపాధ్యాయ అక్రమ బదిలీలు నిలిపేయాలి

- నేడు డిఇఒ కార్యాలయాల వద్ద నిరసన : యుటిఎఫ్ పిలుపు

లోపలి పేజీలో..

క్షేత్ర స్థాయి ప్రణాళికలతోనే అభివృద్ధి

- ప్రత్యామ్నాయ నమూనాగా కేరళ
- 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి - కేరళ ప్రభుత్వ నమూనా'పై ముఖాముఖిలో ఎంఎ బేబి

ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎ బేబి

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ప్రజల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు రూపొందించడం, వాటిని అమలు చేయడం ద్వారానే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, కేరళ రాష్ట్ర విద్యా శాఖ మాజీ మంత్రి ఎం.ఎ.బేబి పేర్కొన్నారు. 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి-కేరళ ప్రభుత్వ నమూనా' అనే అంశంపై అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ డిపిసి సమావేశ హాలులో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ముఖాముఖి కార్యక్రమం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఒ.నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు మేధావులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఎ.బేబి మాట్లాడుతూ కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ముందు నుంచి అనుసరిస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను వివరించారు. భారతదేశం పెట్టుబడిదారీ దేశంగా ఉందన్నారు. ఆ పరిమితులకు లోబడే ప్రత్యామ్నాయ విధానాలు అవలంభించడం ద్వారా ప్రజలకు ఏ మేరకు మేలు చేకూర్చవచ్చో ఆలోచించి అమలు చేస్తోందని తెలిపారు అందులో భాగంగానే పున:పంపిణీని పేద ప్రజలకు అందేలా చర్యలు చేపడుతోందని వివరించారు. అందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా అక్కడ కార్మికుల వేతనాలు ఎక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. సామాజిక భద్రత విషయంలోనూ చర్యలు చేపడుతోందన్నారు. కేరళ రాష్ట్రంలో 85 లక్షల కుటుంబాలు ఉంటే, వాటిలో 65 లక్షల కుటుంబాలకు సామాజిక పింఛను సౌకర్యం కల్పిస్తోందన్నారు. అభివృద్ధికి సంబంధించి క్షేత్ర స్థాయి నుంచి అంటే పల్లె స్థాయిలోనే ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలోనే ఆ గ్రామానికి ఏమి కావాలో నిర్ణయించి పైకి పంపిస్తారన్నారు. అందుకనుగుణంగా నిధుల కేటాయింపులు జరుగుతాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రణాళిక సంఘమే లేకుండా చేసిందన్నారు. ఒక్క కేరళలో మాత్రమే ప్రణాళిక మండళ్లు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు. దానికి ఆర్థిక నిపుణులు వైస్ చైర్మన్‌గా ఉండి రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలను అమలు చేయిస్తున్నారని వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 35 నుంచి 40 శాతం వరకు స్థానిక సంస్థలకే నేరుగా నిధులు కేటాయిస్తారని తెలిపారు. ప్రణాళికలన్నవి పైనుంచి జరగబోవన్నారు. దేశంలో విద్యకు సరైన ప్రాధాన్యత ఉండడం లేదని విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీకి ఆనుకుని ఉన్న హర్యానా రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఒక పత్రిక కథనం రాసిందని గుర్తు చేశారు. కేరళలో ఈ కాలంలో కొత్తగా ఏడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలిపారు. ఆంగ్ల విద్య కోసం ప్రత్యేకంగా ఆరు వేల మంది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారన్నారు. ప్రభుత్వరంగ మిగతా 2లో

జనసేన నాయకుడి చెంపపై కొడుతున్న సిఐ

సిఎం దిష్టి బొమ్మ దగ్ధానికి యత్నం

- జనసేన నేతపై చేయి చేసుకున్న మహిళా సిఐ

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించిన జనసేన పార్టీ నాయకుడిపై తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజూ యాదవ్ చేయిచేసుకున్నారు. శ్రీకాళహస్తిలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామ/వార్డు సచివాలయ వలంటీరు వ్యవస్థపై పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వైసిపి నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు పలుచోట్ల నిరసనలు చేపట్టారు. కొన్నిచోట్ల పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ మిగతా 2లో

సంపద సృష్టి ద్వారా పేదరికం పోవాలి

- జగన్ నాలుగేళ్ల పాలనతో ప్రజలు విసిగిపోయారు
- సమస్యలపై కమ్యూనిస్టులకు కమిట్‌మెంట్ ఎక్కువ
- వలంటీర్లు ప్రజాసమాచారం సేకరించడం సరికాదు
- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంపద సృష్టి ద్వారా పేదరికం పోవాలన్నదే తన ఉద్దేశమని, దీన్ని అర్థం చేసుకోవడం కష్టమైనా మంచి ఫలితాలు ఇస్తుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఉదయం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో మరింత ముందుకు వెళతామని తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టి ఉండాలని, అది లేకపోతే అభివృద్ధి కష్టమని అన్నారు. గతంలో తను అధికారంలో ఉండగా చేసిన అభివృద్ధి పనుల వల్లే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లిందని, గత నాలుగేళ్లుగా జగన్ చేసిన పనుల వల్ల రాష్ట్రం కోలుకోలేని విధంగా దెబ్బతిందని పేర్కొన్నారు. రాజధానిని మురికివాడగా మారుస్తున్నారని, జగన్ చర్యల వల్ల భూమి విలువలు కోల్పోయి రైతులు కూడా నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ తప్ప మరెవరూ అభివృద్ధి చెందలేదని అన్నారు. మూడు రాజధానుల పేరుతో చేసిన అన్యాయం అంతా ఇంతకాదని, దీనివల్ల ఇతర రాష్ట్రాల్లోనూ, దేశాల్లోనూ ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యుత్ రంగంలో చేసిన సంస్కరణల వల్ల గతంలో తాను అధికారం కోల్పోయానని, అప్పుడు వామపక్షాలు నిర్వహించిన పోరాటం, ప్రజాసమస్యలపై వారికుండే కమిట్‌మెంట్ గట్టిదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ నల్గొండ జిల్లాకు చెందిన సిపిఎం ఎమ్మెల్యేలు గట్టిగా నిలదీసేవారని, ఆందోళనలకు దిగేవారని, దీంతో నేరుగా ప్రత్యక్ష పరిశీలనకు వెళ్లి అక్కడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నానని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ నాశనమైందన్నారు. అలాగే వలంటీర్ల వ్యవస్థపై స్పందిస్తూ.. ప్రజల వ్యక్తిగత సమాచారం నేడు వలంటీర్ల చేతుల్లో ఉందని, భూముల వివరాలూ వారివద్దకు వెళ్లిపోయాయని, ఇలా తీసుకోవడం ద్రోహమని అన్నారు. వాటిని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు దిగుతున్నారని వివరించారు. వలంటీర్లు ప్రభుత్వ పథకాలు అందిస్తే అభ్యంతరం లేదని, రాజకీయ కార్యకర్తలుగా మారితే ఊరుకునేది మిగతా 2లో

లోతట్టు ప్రాంత ప్రజలను రక్షిత శిబిరాలకు తరలిస్తున్న సహాయక సిబ్బంది

యమున ఉగ్రరూపం

- 50 ఏళ్ల రికార్డు స్థాయిలో వరద
- కేంద్ర సహాయం కోసం కేజ్రీవాల్ విజ్ఞప్తి

7

కేంద్రం కనుసన్నల్లో శాంతి భద్రతలు!

• సచివాలయ నిబంధనల్లో మార్పులు • ముసాయిదా సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రాల పరిధిలోని అత్యంత కీలకమైన శాంతిభద్రతల అంశం తన కనుసన్నల్లో ఉండేలా... కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దీనిని ప్రతిఘటించి, తన హక్కులను కాపాడుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అడిగిందే తడవుగా నిబంధనలను సవరించడానికి సైతం సిద్ధమైంది. శాంతిభద్రతలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలంటూ అధికారులకు దిశానిర్దేశాన్ని చేస్తూ నూతన మార్గదర్శకాలను రూపొందించింది. ఈ మేరకు సచివాలయ నిబంధనలను (గవర్నమెంట్ బిజినెస్‌రూల్స్)ను సవరిస్తూ రూపొందించిన ముసాయిదా ప్రతిపాదనలను ఉన్నతస్థాయి అధికారులకు పంపిణీ చేసింది. దీంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. 'పాలనాపరమైన లేక రాజకీయంగా ముఖ్య అంశాలు' అంటూ రూపొందించిన అధ్యాయంలో ఈ అంశాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ హోంమంత్రిత్వ శాఖ కొన్ని అంశాలపై

సాధ్యమైనంత త్వరగా సమాచారాన్ని పంపాలని కోరుతోందని పేర్కొన్నారు. నిజానికి ఇప్పుడు కూడా అవసరమైన సందర్భాలల్లో శాంతి భద్రతల పరంగా ఏర్పడిన సున్నిత పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి నివేదిస్తున్నాయి. సాయాన్ని కూడా కోరుతున్నాయి. ఇప్పుడు ఏకంగా బిజినెస్ రూల్స్‌లో చేర్చనుండటంతో ఆచరణలో ప్రతి అంశాన్ని కేంద్రానికి నివేదించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, కేంద్ర జోక్యానికీ అవకాశమిచ్చినట్టు అవుతుందన్న అభిప్రాయం అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది.

సవరణలు ఇలా....

సమైక్య రాష్ట్ర విభజన తరువాత 2018 నవంబర్ నెలలో మొట్టమొదటి సారి గవర్నమెంట్ బిజినెస్ రూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి నోటిఫై చేసింది. సమైక్య రాష్ట్రంలో ఉన్న 59 నిబంధనలను 22కు అప్పట్లో కుదించారు. దీనిలోనే శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలు, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలు, ఉమ్మడి జాబితా కిందకు వచ్చే వాటిని సోదాహరణంగా వివరించారు. 2018 బిజినెస్ రూల్స్‌లోని 20వ నిబంధన ప్రకారం ముఖ్యమంత్రి పేరుతో అధికార యంత్రాంగానికి తాజా సూచనలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

రాజకీయ కార్యక్రమాలు కూడా....?

తీవ్ర స్థాయిలో చోటుచేసుకునే రాజకీయ ఘర్షణలు (పొలిటికల్ అవుట్‌రేజేస్)ను కూడా ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని తాజా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఈ విషయం కూడా చర్చనీయాంశంగా మారింది. వివిధ రాష్ట్రాల్లో జరిగే రాజకీయ పార్టీల కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం నిఘా పెడుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తీవ్ర స్థాయి అని ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ ఆచరణలో దానిని నిర్వచించడం కష్టమని అంటున్నారు. తీవ్ర స్థాయిలో జరిగే ఘర్షణలు, ప్రజా జీవితానికి తీవ్ర స్థాయిలో ఆటంకం కలిగించే సంఘటనలు, కేంద్ర బలగాలను వినియోగించే పరిస్థితులు ఏర్పడినప్పుడు, ప్రకృతి విపత్తులు ఏర్పడి తీవ్ర స్థాయిలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి తక్షణమే తెలియచేయాలని తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు, ముఖ్యమంత్రికి సంబంధిత శాఖ మంత్రికి కూడా ఈ వివరాలను వెంటనే తెలియచేయాలని సూచించారు. వీటిలో అనేక అంశాలపై కేంద్రానికి రాష్ట్రాలు ఇప్పటికే నివేదిస్తున్న విషయం తెలిసిందే.

మంత్రుల ఫైళ్లను తిప్పిపంపవచ్చు

వివిధ అంశాలకు సంబంధించి మంత్రులు రూపొందించే ఫైళ్ళలో తప్పులుంటే వాటిని అధికారులు తిప్పిపంపవచ్చని తాజా ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. కేబినెట్ మంత్రులు తమ విధుల్లో భాగంగా పలు అంశాలపై స్టాండింగ్ మిగతా 7లో

ఆరోగ్య మిత్రలకు వేతనాలు పెంచాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్టు రిఫరెల్ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. అమరావతిలోని సచివాలయంలో ఆర్థికశాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరిని కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆరోగ్య మిత్రలను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకుని హెచ్ఆర్ పాలసీని మార్చాలని కోరారు. ఆరోగ్య మిత్రలందరికీ పదోన్నతులు కల్పించాలని, మెడికల్ లీవ్స్, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కెఎస్ లక్ష్మణరావుతోపాటు యూనియన్ నాయకులు మాచర్ల బుజ్జి తదితరులు ఉన్నారు.

జగన్‌పై దాడి కేసులో విచారణ 25కు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖపట్నం విమానాశ్రయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కోడికత్తితో జరిగిన హత్యాయత్నం కేసుపై విజయవాడలోని ఎన్ఐఎ కోర్టులో బుధవారం విచారణ జరిగింది. నిందితుడు శ్రీనివాసరావు ఈ కేసుకు హజరయ్యారు. ఎన్ఐఎ కోర్టు విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది. బుధవారం జరిగిన విచారణలో జగన్ తరపున న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. ఎన్ఐఎ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్, నిందితుడు తరపున ఆయన న్యాయవాది అబ్దుల్ సలీం వాదనలు వినిపించారు. కుట్రకోణంపై మరలా విచారణ చేయాలని మరోసారి జగన్ తరపున న్యాయవాది వెంకటేశ్వర్లు కోరగా.. ఇప్పటికే పూర్తిస్థాయిలో దర్యాప్తు చేశామని, విచారణ అవసరం లేదని ఎన్ఐఎ తరపున వాదించారు. శ్రీనివాసరావుకు బెయిల్ ఇవ్వాలని అబ్దుల్ సలీం వాదించారు.

డిగ్రీ కళాశాలలకు ఫీజులు ఖరారు

- ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిగ్రీ కళాశాలలకు ఫీజులను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన జిఓ 22ను ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె శ్యామలరావు బుధవారం విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య పర్యవేక్షణ, నియంత్రణ కమిషన్ (ఎపిహెచ్ఇఆర్ఎంసి) ప్రతిపాదించిన ఫీజులను ప్రభుత్వం ఖరారు చేసింది. వచ్చే మూడు విద్యాసంవత్సరాల (2023-24, 2024-25, 2025-26)కు ఈ ఫీజులు ఆయా కళాశాలలకు వర్తిస్తాయి. గతంలో మూడు కేటగిరీలుగా కళాశాలలను ప్రభుత్వం విభజించి ఫీజులను ఖరారు చేసింది. కేటగిరి-1లో 157 కళాశాలలకు, కేటగిరి-2లో 386 కళాశాలలను, కేటగిరి-3లో 620 కళాశాలలుగా విభజించింది. ఈసారి కళాశాలల వారీగా ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. బిఎస్‌సిలో కనీస ఫీజు రూ.15 వేలుగా, గరిష్టం రూ.28 వేలుగా నిర్ధారించింది. బికామ్‌లో కనీస ఫీజు రూ.12 వేలు, గరిష్టంగా రూ.21 వేలుగా నిర్ణయించింది. బిఏలో కనీస ఫీజు రూ.11 వేలు, గరిష్ట ఫీజు రూ.18 వేలుగా ఖరారు చేసింది. బిఏ ఒకేషనల్‌కు కనీస ఫీజు రూ.15 వేలు, గరిష్ట ఫీజు రూ.18 వేలుగా నిర్ణయించింది. బిబిఏ/బిబిఎం, బిసిఏ కోర్సులకు కనీస ఫీజు రూ.18 వేలు, గరిష్ట ఫీజు రూ.30 వేలుగా ఖరారు చేసింది. బిఎస్‌సి ఫుడ్ టెక్నాలజీ సంబంధిత కోర్సులకు రూ.30 వేలుగా నిర్ణయించింది. బిహెచ్ఎం, బిహెచ్ఎంసిటి కోర్సులకు కనీస ఫీజు రూ.30 వేలు, గరిష్ట ఫీజు రూ.40 వేలుగా నిర్ధారించింది. బిఏ, బిబిఏ ఐదేళ్ల కోర్సుకు రూ.18 వేలుగా నిర్ణయించింది. మొత్తం 966 కళాశాలలు ఉంటే 830 కళాశాలలకే ఫీజులు ఖరారు చేసింది. సకాలంలో దరఖాస్తు చెల్లించని కళాశాలల నుంచి ఎపిహెచ్ఇఆర్ఎంసి అపరాధ రుసుం వసూలు చేసిందని, అయినా వీటికి ఫీజులను నిర్ధారించలేదని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. మరోపక్క ఎపి ఉన్నత విద్యామండలి కళాశాల నిర్వహణకు అనుమతిచ్చిందని, ఫీజులను నిర్ణయించకుండా ఎలా నిర్వహించాలని ప్రశ్నిస్తున్నాయి. 30 శాతం అడ్మిషన్లు ఉన్న కళాశాలలకు కూడా ఫీజులను నిర్ధారించలేదు.

బంద్‌కు పిలుపునిచ్చిన ప్రైవేటు కళాశాలలు

రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన ఫీజులకు నిరసనగా ఎపి ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య అసోసియేషన్ బంద్‌కు పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో కంటే ఫీజులను తగ్గించిందని పేర్కొంది. ప్రభుత్వం విడుదల చేసిన ఈ జిఓకు నిరసనగా ఈ నెల 14న డిగ్రీ కళాశాలలు బంద్ పాటించనున్నట్లు తెలిపింది. 18న ఎపి ఉన్నత విద్య పర్యవేక్షణ, నియంత్రణ కమిషన్ (ఎపిహెచ్ఇఆర్ఎంసి) వద్ద ఆందోళన నిర్వహిస్తామని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె గుండారెడ్డి, జె రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఏ వ్యవస్థలోనైనా రాజకీయ జోక్యం ఉండకూడదు

- విజయవాడ ఎంపి కేశినేని నాని

ప్రజాశక్తి - విజయవాడ

వలంటీర్ వ్యవస్థ పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయాలని, కానీ నేడు అది రాజకీయ వ్యవస్థలా తయారైందని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. విజయవాడలోని తన కార్యాలయం వద్ద సబ్సిడీపై 25 ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాని మీడియాతో మాట్లాడుతూ.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కోసం వలంటీర్ వ్యవస్థ పని చేస్తూ ఒక రాజకీయ వ్యవస్థలా తయారైందన్నారు. అలా లేకపోతే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఎటువంటి వ్యవస్థ అయినా మంచిదేనని చెప్పారు. కానీ, ఆ వ్యవస్థలో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు. తమ పాలనా సమయాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలందించడానికి స్వాతంత్ర్యానంతరం అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఆ తర్వాత వచ్చిన అనేక మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అనేక కొత్తకొత్త వ్యవస్థలను తీసుకువచ్చారని గుర్తుచేశారు. ప్రజల కోసం పని చేసే వ్యవస్థలు మంచివేనన్నారు. ప్రస్తుత వలంటీర్ వ్యవస్థగానీ, టిడిపి ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన జన్మభూమి కమిటీలుగానీ ప్రజల కోసమేనని తెలిపారు.

ఉపాధ్యాయ అక్రమ బదిలీలు నిలిపేయాలి

- నేడు డిఇఒ కార్యాలయాల వద్ద నిరసన
- యుటిఎఫ్ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ సిఫార్సు పేరుతో చేస్తున్న అక్రమ బదిలీలు తక్షణమే నిలుపు చేయాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. అక్రమ బదిలీలు వెంటనే నిలిపేయాలని, ఉపాధ్యాయుల జీతభత్యాలు చెల్లించేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ గురువారం సాయంత్రం 4 గంటలకు అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించకపోతే పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు.

ఇటీవల జరిగిన సాధారణ బదిలీలకు సుమారు 80 వేలమంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకుంటే 52 వేల మందికి బదిలీలు జరిగాయని తెలిపారు. కేటాయించిన స్థానంలో పోస్టులు ఖాళీ లేకపోవడం, సాంకేతిక కారణాలు వంటి ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఇప్పటికీ చాలామంది ఉపాధ్యాయులకు పోస్టింగు ఇవ్వలేదని పేర్కొన్నారు. బదిలీలకు ముందు సుమారు 200 మందికి ప్రభుత్వ సిఫార్సుతో చేశారని, ఇప్పుడు సాధారణ బదిలీలు ముగిసిన తరువాత మరో 500 మందికి చేసినట్లు తెలుస్తుందని వివరించారు. ప్రభుత్వ సిఫార్సులతో బదిలీలు చేపట్టడం వల్ల మొత్తం బదిలీల ప్రక్రియ అపహాస్యానికి గురైందని తెలిపారు. బదిలీల్లో అన్యాయం జరిగిన వారికి ప్లేసుల కేటాయింపులో విపరీత జాప్యం చేస్తున్న డిఇఒలు ప్రభుత్వ సిఫార్సు బదిలీలకు మాత్రం వెంటనే పోస్టింగు ఇస్తున్నారని విమర్శించారు. వారు కోరుకున్న ప్లేసులు బ్లాక్ చేసిన వాటిని సైతం ఓపెన్ చేసి కేటాయించారని చెప్పారు. బదిలీల బాధితులకు జిల్లాలో చిట్టచివరి ప్లేసులు కేటాయిస్తున్నారని తెలిపారు.

కమిషనర్‌కు రాసిన లేఖను విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

బదిలీలతోపాటు నిర్వహించిన ప్రమోషన్లలో ప్రమోషన్ కోరుకున్న సీనియర్లకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేసినా అధికారులు పెడచెవిన పెట్టారని అన్నారు. జాబితాలో ప్రమోషన్ పొందినవారి పేర్లు చివరన చేర్చి సుదూర ప్రాంతాలకు కేటాయించారని పేర్కొన్నారు. బదిలీలు జరిగి నెలరోజులైనా ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంగ్త్ నిర్ధారించలేదని పేర్కొన్నారు. సర్దుబాటు ప్రక్రియలో 137 కంటే తక్కువ విద్యార్థులున్న 505 హైస్కూళ్లలో హెచ్ఎం, పిఇటి పోస్టులను తొలగించారని చెప్పారు. అప్‌గ్రేడ్ చేసిన సుమారు 1,500 హైస్కూళ్ల హెచ్ఎం, పిఇటి పోస్టులు కొత్తగా ఇచ్చారని వివరించారు. ప్లస్ టూ హైస్కూళ్లలో 1,746 మంది పిజి టీచర్లను నియమించారని తెలిపారు. ఇటీవల ఎంఇఒ-1 పోస్టులు కొన్ని భర్తీ చేసినా, ఇంకా 162 మండలాలకు ఎంఇఒ-1 లేరని వివరించారు. కొత్తగా నియమించిన ఎంఇఒ-2కు డ్రాయింగ్ పవర్ ఇవ్వకపోగా, కనీసం పక్క మండలాల ఎంఇఒ-1కు అయినా ఎఫ్ఎసి ఇవ్వలేదని చెప్పారు. ఈ కారణాల రీత్యా సుమారు 50 వేలమంది ఉపాధ్యాయులకు జూన్ నెల జీతభత్యాలు ఇంతవరకూ చెల్లించలేదని వెల్లడించారు. వేగంగా చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ తీవ్ర తాత్సారంతో ఉపాధ్యాయులు మరో నెలపాటు జీతాలు పొందలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. డిఎస్‌సి-2003 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పవన్‌కల్యాణ్‌కు ఇంటెలిజెన్స్ బ్యూరో జవాబుదారీనా? : మంత్రి చెల్లుబోయిన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వలంటీర్స్ అసాంఘిక శక్తులకు వివరాలు ఇస్తున్నారన్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అందుకు ఆధారంగా కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరోను ఉటంకించడాన్ని రాష్ట్ర సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రశ్నించారు. సచివాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఐబి అనేది కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానికి సమాచారం ఇస్తుందే కానీ పవన్‌కల్యాణ్‌కు ఎందుకు ఇస్తుందని ప్రశ్నించారు. జాతీయ భావాలుండే పవన్‌కల్యాణ్‌ను టిడిపి అధినేత చంద్రబాబు రెండు జిల్లాల నాయకునిగా పరిమితం చేశారన్నారు. చంద్రబాబు మాట్లాడలేని మాటలను పవన్‌తో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు సంపద సృష్టించి ఉంటే రాష్ట్రంలో ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉండేవి కావన్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో అల్లూరి కృష్ణంరాజు అంత్యక్రియలు

రాజోలు మాజీ ఎమ్మెల్యే అల్లూరి కృష్ణంరాజు మృతి పట్ల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన అంతిమ సంస్కారాలు ప్రభుత్వ లాంఛనాలతో చేయాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు.

గురువారం రాజోలులో కృష్ణంరాజు అంత్యక్రియలు నిర్వహిస్తామని, మధ్యాహ్నం సఖినేటిపల్లి నుంచి సోంపల్లి వరకు అంతిమయాత్ర కొనసాగుతుందని అన్నారు. తనకు రాజకీయ జీవితం ఇచ్చింది అల్లూరి కృష్ణంరాజు అని మంత్రి చెప్పారు.

ఎనర్జీ ఎఫిషియన్సీ సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వ సంస్థకు చెందిన ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్ఎల్) సీనియర్ సలహాదారుగా ఎ చంద్రశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను చంద్రశేఖర్‌రెడ్డికి ఇఇఎస్ఎల్ సిఇఒ విశాల్ బుధవారం హైదరాబాద్‌లో అందజేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పరిరక్షణ సమితి సిఇఒగా పనిచేసిన చంద్రశేఖర్‌రెడ్డి మేలో ఉద్యోగ విరమణ పొందారు. దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ కేంద్రంగా ఇఇఎస్ఎల్ తన కార్యకలాపాలను నిర్వహించనుంది. ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో జరుగుతున్న కార్యక్రమాలు, వ్యాపారాలను పర్యవేక్షించడంతోపాటు కొత్త వ్యాపారాలు చేసేందుకు అవకాశాలను పరిశీలిస్తుంది. ఇఇఎస్ఎల్ ప్రతినిధిగా రాష్ట్రాల్లోని వివిధ ప్రభుత్వ శాఖలు, పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల అధికారులు, ప్రభుత్వరంగ సంస్థలతో వ్యాపార కార్యక్రమాలను నిర్వహించాలి. తనను ఈ పదవిలో నియమించిన విశాల్ కపూర్‌కు చంద్రశేఖర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేస్తానని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇఇఎస్ఎల్ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 36.86 కోట్ల ఎల్ఇడి బల్బులు, 72.18 లక్షల ట్యూబ్‌లైట్లు, 23.59 లక్షల ఇంధన సామర్థ్య ఫ్యాన్లు పంపిణీ చేసినట్లు వివరించారు. ఎపి, తెలంగాణలో ఇఇఎస్ఎల్ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

ఉదయగిరిలో డయాలసిస్ కేంద్రం

- యువగళం పాదయాత్రలో లోకేష్ హామీ

ప్రజాశక్తి- కొండాపురం, గుంటూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని,డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర 154వ రోజు బుధవారం ఉదయగిరి నియోజకవర్గం చోడవరం గ్రామం నుంచి ప్రారంభమైంది. పార్లపల్లి మీదుగా కొండాపురానికి చేరుకుంది. కొండాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ..ఉదయగిరి ప్రాంతం మెట్ట ప్రాంతం అని ఇక్కడ కిడ్నీ వ్యాధులతో అనేక మంది బాధపడుతున్నారని, వారి కోసం ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్ర సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు సిఎం జగన్ అనేక హామీలు ఇచ్చారని..ప్రస్తుతం వారికి జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బిసి కార్పొరేషన్ ద్వారా ఉప కులాలకు దామాషా వారిగా నిధులు సమకూరుస్తామన్నారు. అంతకుముందు లోకేష్‌ను జెసి దివాకర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. నంద్యాలకు చెందిన తాత తులసిరెడ్డి తన కార్యకర్తలతో కలిసి లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు.

కొండాపురం బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకేష్

పాదయాత్రకు నేడు, రేపు విరామం

తనపైనా, తన కుటుంబంపైనా అసత్య ఆరోపణలను ప్రచారం చేస్తున్న వైసిపి నేతలపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో తన వాంగ్మూలాన్ని ఇవ్వడానికి గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టుకు గురు, శుక్రవారం లోకేశ్ హాజరు కానున్నారు. దీంతో యువగళం పాదయాత్రకు రెండ్రోజులపాటు విరామం ఇచ్చారు. లోకేశ్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి గతేడాది హైదరాబాద్‌లో అనారోగ్య సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడగా ఆమె మరణానికి హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్డులోని 5.73 ఎకరాల భూమి వివాదమే కారణమని వైసిపి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడంతో వారిపై మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో లోకేష్ క్రిమినల్ కేసు దాఖలు చేశారు. నారా చంద్రబాబుని సారా చంద్రబాబు నాయుడు అని పిలవాలని ఎమ్మెల్సీ పోతుల సునీత చేసిన వ్యాఖ్యలపైనా ఫిర్యాదు చేశారు.వీరిద్దరిపై దాఖలైన కేసుల్లో వాంగ్మూలం ఇచ్చేందుకు ఆయన మంగళగిరి రానున్నారు.

హైదరాబాద్ నానక్‌రామ్‌గూడాలో ఆంధ్రా ప్రజల డేటా

- వలంటీర్లతో సేకరించి దాస్తున్న జగన్
- తాడేపల్లిగూడెం సభలో జనసేనాని పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- ఉంగుటూరు

గ్రామ/వార్డు వలంటీర్ల ద్వారా ఇంటింటా సేకరించిన ప్రజల డేటా మొత్తం హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడాలో ఎందుకు దాస్తున్నారో చెప్పాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌ను జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇది ప్రజల భద్రతకు ముప్పు కాదా? అని నిలదీశారు. వారాహి విజయయాత్ర రెండో దశలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బుధవారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్రంలో ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలి రూ.275 ఇస్తుండగా, వలంటీర్లకు జగన్ రూ.164.38 పైసలు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై అసత్య దూషణలకు పాల్పడినందునే ముఖ్యమంత్రి జగన్‌పై గౌరవం పోయిందన్నారు. రాజకీయ నేతలెప్పుడూ ప్రతిపక్ష నేతల భార్యలను, తల్లులను తిట్టలేదని, జగన్ మురా మాత్రం తనను, తన కుటుంబాన్ని అనరాని మాటలు అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2.5 లక్షల మంది వలంటీర్లలో అందరూ చెడ్డవారు కాదని, వారిలోనూ కష్టపడే మంచి వారు ఉన్నారని అన్నారు. రెడ్‌క్రాస్ వలంటీర్ వ్యవస్థకి మనదేశంలో రాష్ట్రపతి, ఆయా రాష్ట్రాల గవర్నర్లు బాధ్యులుగా ఉంటారని, మన రాష్ట్రంలోని వలంటీర్ల వ్యవస్థకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. నేరం చేసిన పలువురు వలంటీర్లకు భయం లేకుండా పోయిందని, అది వారసత్వం కింద అంటుకుంటోందని దుయ్యబట్టారు. అంతకుముందు అలంపురం నుంచి తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీ వరకూ రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో ప్రసంగిస్తున్న పవన్

గ్రీన్ ఇండియాలో భాగస్వాములవుదాం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో:

గ్రీన్ ఇండియాలో అందరూ భాగస్వాములవ్వాలని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. జాతీయ రహదారుల వెంబడి దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కొత్తపాలెం గ్రామపరిధిలో ప్రారంభించారు. రేణిగుంట నుండి ఎన్‌హెచ్- 71లోని నాయుడుపేట వరకు వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హితమైన బయో ఇథనాల్ ఇంధనం వాడకంలోకి తీసుకువస్తున్నామని, దీనివల్ల కాలుష్యం తగ్గడమేకాక పెట్రోల్, డీజల్ ధరలు తగ్గుతాయన్నారు. ఎన్‌హెచ్ఎఐ పర్యావరణ అనుకూల జాతీయ రహదారులను అభివృద్ధి చేయడానికి ప్లాంటేషన్ డ్రైవ్‌లను చేపట్టిందని తెలిపారు. వాహనాల నుంచి వెలువడే ప్రత్యక్ష కాలుష్యం తగ్గించేందుకు 2016-17 నుంచి 2021-22 వరకు దాదాపు 2.74 కోట్ల మొక్కలు నాటారని, వాటికి 'హరిత్ పాత్' మొబైల్ యాప్ ద్వారా జియో-ట్యాగ్ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారులు భవనాల శాఖమంత్రి దాడిశెట్టి రాజా, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, తిరుపతి ఎంపి గురుమూర్తి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్ రెడ్డి, అధికారులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి

సంపద సృష్టి ద్వారా పేదరికం పోవాలి

మొదటి పేజీ తరువాయి

లేదని హెచ్చరించారు. రాజకీయాలకు అర్హతలేని వ్యక్తులు నేడు మంత్రులుగా ఉన్నారని, వారందరినీ ఇంటికి పంపించాల్సిన సమయం దగ్గరపడిందని అన్నారు. పోలీసు వ్యవస్థ చేతగాని విధంగా తయారైందని తెలిపారు. సిఐడి అధికారి సంజయ్‌కు చేయకూడని పనులు అప్పగించి చివరకు అతనికి గుండెజబ్బు తెప్పించారని, ఇంతకంటే మూర్ఖత్వం వేరొకటి లేదని అన్నారు. మార్గదర్శి, అమరావతిలో భూకుంభకోణం అన్నీ కుట్రపూరితంగా కక్షతో చేసేవేనని, అవి చేయలేక అతను ఒత్తిడికి గురై అనారోగ్యం పాలయ్యాడని అన్నారు. చెరుకుపల్లి సమీపంలో అక్కను వేధించొద్దన్నందుకు బాలుడిని చంపేశారని, దీనిపై సిఎం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. రాజకీయాల్లో డబ్బు ప్రభావం తగ్గాలని, అప్పుడే ప్రజలు, సేవలకు అధిక ప్రాధాన్యత ఉండే విధంగా పనులు చేపడతారని తెలిపారు. దీనికోసమే పెద్దనోట్లు రద్దు చేయాలని కోరానన్నారు.

ఇప్పుడు తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో తనకు ఓట్లు వేయకపోవచ్చని, కానీ అభివృద్ధి చేశాననే ఆనందం శాశ్వతమన్నారు. యువతను కూడా ముందుకు తీసుకెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

ఫుల్‌బెంచ్‌కు రాజధానిలో ఇళ్ల నిర్మాణాల కేసు

- డివిజన్ బెంచ్ ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలకు ఇళ్లు నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాజధాని రైతులు తాజాగా దాఖలు చేసిన పిటిషన్లను త్రిసభ్య ధర్మాసనానికి నివేదించాలని హైకోర్టు రిజిస్ట్రీకి ద్విసభ్య ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ జ్యోతిర్మయితో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం చేసిన సవరణ చట్టం, జిఓ 45ను సవాల్ చేస్తూ దాఖలైన అన్ని వ్యాజ్యాలనూ తామే వింటామని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసిందని, ఇళ్ల నిర్మాణాలను సవాల్ చేసిన కేసుల్ని కూడా త్రిసభ్య ధర్మాసనానికే నివేదించాలని సిఆర్‌డిఎ తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది కాసా జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వినతిని డివిజన్ బెంచ్ ఆమోదించింది. ఈ కేసులను కూడా త్రిసభ్య ధర్మాసనం ముందున్న కేసులతో జత చేయాలని హైకోర్టు రిజిస్ట్రీకి ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వులతో రాజధాని ప్రాంతంలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టరాదంటూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారణ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు దాఖలైన అనుబంధ పిటిషన్లతోపాటు పేదలు ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్-5 జోన్‌కు అనుగుణంగా చేసిన చట్ట సవరణను సవాల్ చేసిన వ్యాజ్యాలను కూడా కలిపే విచారిస్తామని ప్రకటించింది. కొత్త చట్టాన్ని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు 1,402 ఎకరాలను ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లకు బదలాయింపునకు చెందిన జిఓ 45ను సవాల్ చేసిన వ్యాజ్యాలను ద్విసభ్య ధర్మాసనానికి నివేదించేందుకు త్రిసభ్య ధర్మాసనం మంగళవారమే నిరాకరించింది. ఒకే అంశానికి చెందిన వేర్వేరు కేసుల్ని వేర్వేరు బెంచ్‌లు విచారణ చేయడం సరికాదని తేల్చింది. ఈ నెల 17న విచారణ చేస్తామని న్యాయమూర్తులు జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరీతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారమే ప్రకటించింది.

ఈ కేసుల విచారణ సందర్భంగా అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరామ్ స్పందిస్తూ.. అన్ని వేర్వేరు కేసుల్లోని అభ్యర్థనలు ఒకటేనని, అన్నిటినీ త్రిసభ్య ధర్మాసనమే వినాలని కోరారు. సవరణ చట్టం, జిఓ 45ను సవాల్ చేసిన గత కేసుల్లోని అభ్యర్థనలు, ఇళ్ల నిర్మాణాలు చేయరాదన్న తాజా కేసులోని అభ్యర్థన ఒకటేనని వివరించారు. ఈ వాదనతో త్రిసభ్య ధర్మాసనం అంగీకరించింది. రాజధాని ప్రాంతం అభివృద్ధి వ్యవహారంపై దాఖలైన కోర్టు ధిక్కార పిటిషన్లపై ఎజి వాదిస్తూ.. దీనికి చెందిన అంశాలపై దాఖలైన కేసులు సుప్రీంకోర్టులో ఉన్నాయన్నారు. అదే అంశంపై హైకోర్టు విచారణ సబబు కాదన్నారు. దీంతో రైతులు దాఖలు చేసిన కోర్టు ధిక్కార వ్యాజ్యాలపై విచారణను 8 వారాలకు వాయిదా వేస్తున్నట్లు త్రిసభ్య ధర్మాసనం ప్రకటించింది.

ఎన్నికలకు సిద్ధంకండి

- మరో ముగ్గురికి పార్టీ పర్యవేక్షక బాధ్యతలు
- ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా సమాధానాలు
- మంత్రివర్గ సమావేశంలో సిఎం ఆదేశాలు!

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతి ఒక్కరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మంత్రులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. ఎన్నికలు ముందస్తా లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వకపోయినా.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని సిఎం చెప్పినట్లు తెలిసింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు చురుగ్గా పాల్గొనడంతోపాటు ఆయా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మమేకం కావాలని మంత్రులను ఆదేశించారు. తాము చేసిన మంచి పనులు, ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధి గురించి వారికి వివరించాలన్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం అధికారులందరూ బయటకు వెళ్లిన తర్వాత సుమారు 40 నిమిషాలు మంత్రులతో సమావేశం నిర్వహించారు. వీటితోపాటు పార్టీ పర్యవేక్షక బాధ్యతలను పర్యవేక్షించేందుకు సిఎంఒతో అనుసంధానం చేసుకుంటూ ముందుకు సాగేందుకు వీలుగా త్వరలో ముగ్గురిని నియమించనున్నట్లు మంత్రులకు స్పష్టం చేసినట్లు తెలిసింది. ప్రతిపక్షాలు, తమ ప్రభుత్వంపై విమర్శల దాడి పెంచిన నేపథ్యంలో అదే స్థాయిలో మంత్రులు, పార్టీ బాధ్యులను కలుపుకుని ఎదురుదాడి చేయాలని మంత్రులను సిఎం ఆదేశించినట్లు తెలిసింది. ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేస్తున్న విమర్శలను ఎక్కడికక్కడ స్థానిక నేతలు ప్రెస్‌మీట్లు పెట్టి తిప్పికొట్టాలని, సోషల్ మీడియా ద్వారా విమర్శల దాడిని పెంచాలన్నారు.

హాస్టల్‌ను పరిశీలిస్తున్న మంత్రి రాజన్నదొర, అధికారులు

ఎస్‌టి హాస్టళ్లలో సిసి కెమెరాలు : మంత్రి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెం గిరిజన సంక్షేమ హాస్టల్‌లో సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామంత్రి పీడిక రాజన్నదొర ఆదేశించారు. హాస్టల్ విద్యార్థి గోగుల అఖిల్‌వర్ధన్‌రెడ్డి హత్య నేపథ్యంలో బుధవారం బాలుడి తల్లిదండ్రులను ఆయన కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థి మృతి బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సిఎం సహాయ నిధి నుండి రూ.10 లక్షల చెక్కును మృతుని తల్లిదండ్రులకు మంత్రి అందజేశారు. తొలుత ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గిరిజన సంక్షేమ పాఠశాలలోని విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్‌కు వచ్చారు. హాస్టల్ పరిసరాలు, గదులు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, ఆర్ఓ ప్లాంట్, భోజన తయారీ హాల్‌ను పరిశీలించారు. మంత్రి వెంట గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మురళీ, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఐటిడిఎ పిఒ సత్యనారాయణ ఉన్నారు.

క్షేత్ర స్థాయి ప్రణాళికలతోనే అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన పేపరు మిల్లు, విమానాశ్రయాలను ప్రయివేటుకు అప్పగించే ప్రయత్నం కేంద్రం చేస్తే, వాటిని రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసి అభివృద్ధి బాటలో పయనింపజేస్తోందని గుర్తు చేశారు. కేరళ రాష్ట్రంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎక్కువనే తెలిపారు. ప్రధానంగా యువత కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలు అమోఘమని కొనియాడారు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే క్షేత్ర స్థాయి నుంచి ప్రణాళికలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రభుత్వాలు ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉందని తెలిపారు. భూ పంపిణీని చేపట్టాల్సి ఉందన్నారు. కేరళలో ముందు నుంచి వస్తున్న వామపక్ష ప్రభుత్వాలు వీటి అమలుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ ముందుకుపోతుండడంతోనే మానవాభివృద్ధి సూచికల్లోనూ కేరళ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, సావిత్రి, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, ఎస్ఎం.బాషా, పురప్రముఖులు, మేధావులు పాల్గొన్నారు.

సిఎం దిష్టి బొమ్మ దగ్ధానికి యత్నం

మొదటి పేజీ తరువాయి

దగ్ధం చేశారు. ఇందుకు ప్రతిగా ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు శ్రీకాళహస్తిలోని పెళ్లి మండపం సెంటర్‌కు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా వాగ్వాదం, తోపులాట జరిగింది. దీంతో, ఆగ్రహించిన సిఐ అంజూ యాదవ్ అందరూ చూస్తుండగానే జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కె.సాయిప్రసాద్ రెండు చెంపలు చెళ్లుమనిపించింది. ఆయనతోపాటు పలువురు జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై సిఐని వివరణ కోరగా, జనసాంద్రత ఉండే ప్రదేశంలో పోలీసులు పెనుగులాడుతున్నా దిష్టిబొమ్మకు నిప్పుపెట్టే ప్రయత్నం చేయడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని భావించి వారించే క్రమంలో అలా చేశానని చెప్పారు.

జలాశయాల్లో పడిపోతున్న నిల్వలు

- కృష్ణా బేసిన్‌లో పొంచి ఉన్న నీటి ఎద్దడి
- ఖరీఫ్ సాగు ఆలస్యం అయ్యే ప్రమాదం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా పరివాహక ప్రాంతంలో ఈ ఏడాది నీటి ఎద్దడి పొంచి ఉంది. గతేడాది ఇదే సమయానికి కృష్ణా క్యాచ్‌మెంట్ ఏరియాలో భారీ వర్షాలు కురిసి దాదాపు వరదలు వచ్చిన పరిస్థితి ఉంది. ఈ ఏడాది ఇప్పటి వరకు ఎగువ నుంచి నీరు రాకపోవడంతో శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల జలశయాల్లో నీటిమట్టాలు తగ్గిపోతున్నాయి. రాబోయే పక్షం రోజుల్లో ఎగువ నుంచి నీరు రాకపోతే కృష్ణా డెల్టా, సాగర్ ఆయకట్టు పరిధిలో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారనుంది. గత నెల మూడో వారంలోనే కృష్ణా డెల్టాకు ప్రకాశం బ్యారేజి నుంచి నీరు విడుదల చేసినా ప్రస్తుతం కృష్ణా తూర్పు (ఉమ్మడి కృష్ణా) జిల్లాకు మాత్రమే నీరు ఇస్తున్నారు. పశ్చిమ డెల్టా (గుంటూరు, బాపట్ల జిల్లాలు)కు కేవలం 100 క్యూసెక్కులు మొక్కుబడిగా విడుదల చేస్తున్నారు. దీంతో, ప్రస్తుతం పశ్చిమ డెల్టాలో ఇంత వరకు నారుమళ్లు కూడా పోయలేదు. కేవలం 150 ఎకరాల్లోనే వెదపద్ధతిలో వరి సాగవుతోంది. సాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. పల్నాడు జిల్లాలో 25 వేల ఎకరాల్లో పత్తి మాత్రమే సాగు చేశారు. ప్రస్తుతం శ్రీశైలం, సాగర్, పులిచింతల జలాశయాల్లో నీరు తగ్గిపోవడంతో ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో సాగు బాగా ఆలస్యం అయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. తెలంగాణలో ఖమ్మం, నల్గొండకు కూడా సాగర్ నుంచి నీరు విడుదల కావాల్సి ఉంది. సాగర్ కాల్వల నుంచి నీటి విడుదలపై ప్రభుత్వం ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. శ్రీశైలానికి ఎగువ నుంచి ఇన్‌ఫ్లో రావడం లేదు. శ్రీశైలం జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 215.80 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 33.71 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. గతేడాది జులై 12 నాటికి 44.15 టిఎంసిల నీరు నిల్వ ఉంది. సాగర్ జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 312.04 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 147.46 టిఎంసిలు ఉన్నాయి. గతేడాది ఇదే రోజుకు 165.23 టిఎంసిలు నిల్వ ఉంది. పులిచింతల గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 45.77 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 22.92 టిఎంసిలే ఉన్నాయి. గతేడాది ఇదే రోజుకు 32.83 టిఎంసిల నిల్వ ఉంది. గతేడాది జులై రెండో వారం కల్లా ఆల్మట్టి, నారాయణ్‌పూర్, జూరాల జలాశయాలకు వరద ప్రారంభమైందని, ఈ ఏడాది ప్రస్తుతం కర్ణాటకలో వర్షాలు లేక ఎగువ నుంచి జలాశయాలకు నీరు రావడంలేదని అధికారులు తెలిపారు. గతేడాది ఆగస్టు మొదటి వారంలోనే కృష్ణా డెల్టా, సాగర్ ఆయకట్టుకు నీరు రావడం ప్రారంభమైందని, ఈఏడాది ఎప్పటికి నీరు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. దీంతో, ఈ ఏడాది ఖరీఫ్ సాగు జాప్యం జరిగే అవకాశం ఉంది. గత కొద్ది రోజులుగా ఖమ్మం, ఎన్‌టిఆర్ జిల్లాలు, పులిచింతల దిగువ ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. దీంతో, ప్రకాశం బ్యారేజీకి ప్రస్తుతం 10,803 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఈ నేపథ్యంలో తూర్పు డెల్టాకు 7,244 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 1,116 క్యూసెక్కుల నీటిని బుధవారం విడుదల చేసినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

నాగార్జున సాగర్ కుడికాలువ (ఫైల్ ఫొటో)

ఎపికి రూ.493.60 కోట్ల ఎస్‌డిఆర్‌ఎఫ్ నిధులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు రూ.493.60 కోట్ల ఎస్‌డిఆర్‌ఎఫ్ నిధులు విడుదలయ్యాయి. తెలంగాణకు రూ.188.80 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ 22 రాష్ట్రాలకు రూ.7,532 కోట్లు విడుదల చేసింది. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు ఈ మొత్తం విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - వేంపల్లె

సాంబశివారెడ్డి (ఫైల్)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన కడప జిల్లా వేంపల్లె మండలంలో బుధవారం చోటు చేసుకుంది. మృతుని కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అలవలపాడు గ్రామానికి చెందిన ఎద్దుల సాంబశివారెడ్డి (35)కి ఐదు ఎకరాల సొంత పొలం ఉంది. ఇందులో ఈ ఏడాది చీనీ, ఉల్లి పంటలు సాగు చేశారు. పంటల సాగు నిమిత్తం సుమారు రూ.13 లక్షలు అప్పు చేశారు. పంటలు దక్కకపోవడంతో రుణభారం అధికమైంది. రుణదాతల ఒత్తిడి తాళలేక, అప్పులు తీరే దారిలేక ఇంట్లోనే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చారు : కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పుల ప్రదేశ్‌గా మార్చారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించడం లేదని, అప్పులు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. రాష్ట్ర అప్పు ఇప్పటికే దాదాపు రూ.10 లక్షల కోట్లకు చేరిందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అప్పులను ఏమాత్రం రాష్ట్రాభివృద్ధికి వినియోగించలేదని విమర్శించారు. ఎఫ్‌ఆర్‌ఎంబి రుణపరిమితికి మించి అప్పులు చేయటం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. కేవలం 90 రోజుల్లో రూ.27 వేలకోట్ల అప్పులు తెచ్చి రికార్డు సృష్టించారని విమర్శించారు. కేవలం అప్పుల కోసం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు, చెత్తపన్ను, ఆస్తిపన్నులో సంస్కరణలు తెచ్చి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు.

చంద్రయాన్-3 కోసం శ్రీహరికోటలో సందడి

- తొమ్మిది రోజుల వ్యవధిలోనే మరో ప్రయోగం
- నేడు కౌంట్ డౌన్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట :

చంద్రయాన్-3 ప్రయోగం కౌంట్‌డౌన్‌కు సిద్ధమైంది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3ని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించనున్నారు. ఈ ప్రయోగంతో భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట సందడిగా మారింది. అత్యంత భద్రత ప్రదేశమైనా ఈ రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రస్తుతం కీలకమైన చంద్రయాన్-3 ప్రయోగంతో మరింత పటిష్టంగా మారింది. ఈ నేపథ్యంలో షార్ అడవుల్లో సిఐఎస్‌ఎఫ్ దళాలు కూబింగ్ నిర్వహిస్తున్నాయి. సూళ్లూరుపేట, శ్రీహరికోట మార్గంలోను, షార్‌లోని మొదటి, రెండవ గేట్ల వద్ద, లాంచ్ ప్యాడ్ వరకు అడుగడుగున తనిఖీలు చేస్తున్నారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు, కోస్ట్ గార్డ్ గస్తీ తీవ్రం చేశాయి. మూడ్రోజులు ముందు నుంచే షార్ భద్రతా వలయంలో ఉంది.

కౌంట్‌డౌన్‌కు సిద్ధమవుతున్న చంద్రయాన్ -3

శ్రీహరికోటలో చంద్రయాన్-3 ప్రయోగ తుది ఏర్పాట్లు ఒకవైపు జరుగుతుంటే మరోవైపు పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ప్రయోగం జరపడానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. తొమ్మిది రోజుల వ్యవధిలోనే ఈ నెల 23న ఉదయం 6.30 గంటలకు ఈ రాకెట్‌ను ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించడానికి సమాయత్తం అవుతున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్, మలేషియా వంటి దేశాల కమర్షియల్ శాటిలైట్లను అంతరిక్షంలోకి చేర్చబోతున్నారు. ఒకేసారి షార్‌లో ఐదు రాకెట్లను అనుసంధానం చేసుకునే సౌకర్యాలు ఉన్నాయి. మరో రెండు రాకెట్లు మొదటి, రెండవ ప్రయోగ వేదికలపైకి చేర్చి తుది పరీక్షలు జరుపుకోవడానికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో షార్‌లో కేవలం చంద్రయాన్-3తో సరిపెట్టుకోకుండా పదేపదే లాంచింగ్‌లు జరపడానికి శాస్త్రవేత్తలు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు.

రాజోలు మాజీ ఎమ్మెల్యే కృష్ణంరాజు ఇకలేరు

ప్రజాశక్తి - రాజోలు (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా)

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత అల్లూరి కృష్ణంరాజు (83) అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. వయోభారంతో బాధపడుతున్న ఆయన కొన్నిరోజులుగా అనారోగ్యానికి గురయ్యారు. పరిస్థితి విషమించి హైదారాబాద్‌లోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. రాజోలు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితులుగా ఉండేవారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజోలు నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం 2009 ఎన్నికల్లో తన అనుచరుడు ప్రస్తుత ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి గెలుపొందేలా చేశారు. 2013లో వైసిపిలో చేరారు. గురువారం ఉదయం సఖినేటిపల్లిలోని తన నివాసంలో అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచి, అనంతరం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కృష్ణంరాజుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన భార్య అల్లూరి మల్లేశ్వరి ప్రస్తుతం టిటిడి బోర్డు మెంబరుగా ఉన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- కిలోన్నర బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అంతర్రాష్ట్ర దొంగను గుంటూరు జిల్లా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అతని నుంచి కిలోన్నర బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్ మీడియాకు వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. ఇటీవల గుంటూరు కొత్తపేట వడ్డూరివారివీధిలో మామిడి వ్యాపారి నరసింహారావు ఇంటి తాళం పగులగొట్టి అంతర్రాష్ట్ర దొంగ మిక్కిలి వంశీకృష్ణ అలియాస్ వంశీ 1410 గ్రాముల బంగారు ఆభరణాలను చోరీ చేశాడు. అతనిపై తెలంగాణలో 77 చోరీ కేసులు, ఆంధ్రప్రదేశ్‌లో 15 దొంగతనం కేసులున్నాయి. ఈ నెల ఐదున గుంటూరులో జరిగిన భారీ చోరీ కేసులో సిసి కెమెరాలు, నిందితుడి వినియోగించిన కారు నెంబరు ప్లేటు, ఇతర సాంకేతికత ఆధారంగా వంశీని గుర్తించారు. అతని నుంచి 150 గ్రాముల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌పి చెప్పారు.

AMARAVATI SMART AND SUSTAINABLE CITY CORPORATION LIMITED
Lenin Center, Governorpet, Vijayawada-520002 (A.P.)

E-PROCUREMENT TENDER NOTICE

NIT No. ASSCCL/Smart Cities/01/2nd Call Dated: 11.07.2023

Name of Work: "Construction of Neighborhood schools and Health care centres in 25 EWS layouts in the Amaravathi capital city region under ASSCCL (Amaravathi Smart and Sustainable City Corporation limited) Amaravati, Andhra Pradesh-Proposals submitted for Neighborhood schools and Health care centers" Total number of works: 9 Nos.

S. No.	Name of Work	Estimate Amount (Rs. in Crores)
1	Construction of Health Care Center in GNT -9 Layout at Nowluru, Amaravathi.	1.67
2	Construction of Health Care Center in GNT -10 Layout at Nidamarru, Amaravathi.	1.67
3	Construction of Health Care Center in NTR -8 Layout at Nidamarru, Amaravathi.	1.67
4	Construction of Health Care Center in NTR-5 Layout at Nidamarru, Amaravathi.	1.67
5	Construction of Health Care Center in NTR-6 Layout at Nidamarru, Amaravathi.	1.67
6	Construction of School in GNT-9 Layout at Nowluru, Amaravathi.	2.27
7	Construction of School in NTR-7 Layout at Nidamarru, Amaravathi.	2.27
8	Construction of School in NTR-5 Layout at Nidamarru, Amaravathi.	2.27
9	Construction of School in NTR-11 Layout at Nidamarru, Amaravathi.	2.27

The bids can be downloaded on AP e-procurement portal from: **13.07.2023 to 27.07.2023 up to 15:00 Hrs. Due date for submission of Bid: 27.07.2023 up to 15.30 Hrs, Technical bid opening: 27.07.2023 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.asscl.ap.gov.in** or **www.crda.ap.gov.in**

MD & CEO, ASSCCL

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి

సహ-ఋణగ్రహీతలు : శ్రీమతి పొలంరాజు రాగ సుధ, భర్త : లేటు అనపర్తి రాఘవ (తండ్రి : పివిఎస్ **రామకృష్ణా రావు,** డోర్ నెం.7-5-82ఎ, రామాలయం వీధి, ఎమ్.ఎమ్.రోడ్, ఒంగోలు-523 001).

చట్టరీత్యా వారసులు 1 : శ్రీ అనపర్తి వెంకట సత్యనారాయణ, డి.నెం.229, డోర్ నెం.87-16-4216, సాయి బృందావన్ కాలనీ, విశాలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ వెనుకవైపు, నల్లపాడు రోడ్, గుంటూరు-522004.

చట్టరీత్యా వారసులు 2 : శ్రీమతి అనపర్తి కమల, డి.నెం.229, డోర్ నెం.87-16-4216, సాయి బృందావన్ కాలనీ, విశాలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ వెనుకవైపు, నల్లపాడు రోడ్, గుంటూరు-522004.

లేటు అనపర్తి రాఘవ గారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా **గుంటూరు** బ్రాంచి నుండి **గృహఋణ** సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతాలో **తేది.04.05.2023 నాటికి రూ.23,36,996/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** + వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు, విశాలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ వెనుక వైపు, సమీప డోర్ నెం.25-25-42, ప్లాటు నెం.12 నందు, డి.నెం.229 వద్ద ఉన్న 125-66 చ॥గ॥లు లేదా 105-06 చ॥మీ॥లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి నకు **హద్దులు : తూర్పు** : పటాన్ గౌస్ గారి ఆస్తి, **దక్షిణం** : 20 అ॥ల వెడల్పు గల రోడ్, **పడమర** : పాట్లు నెం.13, **ఉత్తరం** : షేక్ అబిద్ గారి ఆస్తి.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం **ది.01.05.2023 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది.** ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.04.05.2023** నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు
తేది : 12.07.2023

సం/-అధీకృత అధికారి,
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- ఎపి గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను తక్షణం ఉపసంహరించుకోవాలని సిఐటియు అనుబంధ సంఘమైన ఎపి గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కన్వీనరు ఎస్ నూర్‌మహ్మద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మహిళలు అదృశ్యానికి గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లు కారణమని పవన్‌కల్యాణ్ నిరాధారంగా మాట్లాడటం తగదన్నారు. మిస్సింగ్ కేసులు నిజమైతే పవన్‌కల్యాణ్ పోలీస్ కేసులు పెట్టాలన్నారు. ఉన్నత చదువులు చదివినా ఎక్కడా ఉపాధి అవకాశాలు లేక సొంత గ్రామంలో అతి తక్కువ వేతనంతో పేద ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తున్న వారిని అవమానించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు, సంక్షేమ పథకాలను పేదలకు అందించడంలో వలంటీర్లు విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. వలంటీర్లకు పవన్‌కల్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సంతోషరావు

తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో జాప్యం వద్దు

- ఎపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్

ప్రజాశక్తి - కడప

రైతులకు పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూసుకోవాలని అధికారులను ఎపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ కె.సంతోషరావు ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తెలిపారు. కడప నగరంలోని ఐఎంఎ హాల్లో బుధవారం కడప డివిజన్ పరిధిలోని కడప, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వల్లూరు, చెన్నూరు మండలాల క్షేత్రస్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషరావు మాట్లాడుతూ.. లైన్లలో తిరగాలని, సమస్యలను గుర్తించాలని, ముందస్తు మరమ్మతులు చేపట్టాలని, నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం ప్రజలకు అందించాలని, రైతులకు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్తు సేవలు నిర్దేశిత సమయంలో వినియోగదారులకు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులు వినియోగదారులకు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలన్నారు. కడప డివిజన్ పరిధిలో అత్యధికంగా విద్యుత్ బకాయిలున్నాయని, వసూలుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు ధర్మన్న, గురవయ్య, ఒఎస్‌డిఎస్ శ్రీనివాసులు, ఎస్‌ఇ ఎస్.రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బైక్‌బజార్ ఫైనాన్స్‌తో 2వేల ఇవిల డెలివరీ : బిగాస్

హైదరాబాద్ : బైక్‌బజార్ ఫైనాన్స్ ద్వారా పిక్యూ డెలివరీ భాగస్వాములకు 2,000 విద్యుత్ వాహనాలను డెలివరీ చేయనున్నట్లు బిగాస్ ప్రకటించింది. ఆయా సంస్థలతో భాగస్వామ్యంతో చివరి మైలు డెలివరీ కార్యకలాపాలను ఉన్నతంగా మార్చడంతో పాటుగా రవాణ పరిష్కారాలను ప్రోత్సహించడం లక్ష్యమని బిజి ఎలక్ట్రిక్ స్కూటర్స్ వ్యవస్థాపకుడు, ఎండి హేమంత్ కబ్రా తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో పలువురి వినియోగదారులకు బిగాస్ ఇవిలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ వాహనాలకు ఫైనాన్స్‌ను అందించడాన్ని బైక్‌బజార్ సులభతరం చేయనుందన్నారు. తాము అమ్మకాల తర్వాత కూడా ఉత్తమ సర్వీసింగ్ సేవలను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

సంస్కృతంపై అవగాహన పెంచండి

- ఎన్ఎస్‌యు ఛాన్స్‌లర్ ఎన్ గోపాలస్వామి

ప్రజాశక్తి- ఎస్‌వియు క్యాంపస్ (తిరుపతి)

ఎన్.గోపాల స్వామి

సంస్కృతంలోని ఆధునిక విషయాలను ప్రస్తుత తరానికి అందిస్తూ, సంస్కృత భాషను ప్రజలందరికీ చేరువ చేర్చేందుకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎన్ గోపాలస్వామి పిలుపునిచ్చారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో భారత ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ, మైసూర్ సాంస్కృతిక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు జరిగే జాతీయ సంస్కృత సమ్మేళనం బుధవారం తిరుపతి జిల్లా తిరుపతి నగరంలోని సంస్కృత వర్సిటీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రాచీన గ్రంథాలలో దాగివున్న నిగూఢమైన విజ్ఞానాన్ని ప్రస్తుత తరానికి అందించే విధంగా సంస్కృతాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లాలని భాషా పండితులకు, పరిశోధకులకు సూచించారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ రంజన్ చోప్రా మాట్లాడుతూ, తిరుపతిలోని స్థానిక సంస్కృత సంస్థల ద్వారా సంస్కృత భాషను ప్రజలకు చక్కగా ప్రచారం చేసేందుకు ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు ఈ సమ్మేళనాన్ని ఇక్కడ నిర్వహించామన్నారు. టిటిడి కార్యనిర్వహణాధికారి ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా, శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా, ప్రతిరోజు సంస్కృతాన్ని ప్రసారం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ నందూరి ఉమా, వర్సిటీ ఉపకులపతి ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ చల్లా వెంకటేశ్వర్, సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఆచార్య కుమ్ముదాశర్మ, డిప్యూటీ సెక్రటరీ సురేష్ బాబు, జాతీయ సమ్మేళనం కోఆర్డినేటర్ ఆచార్య కె గణపతి భట్, కోఆర్డినేటర్ డాక్టర్ జెబి చక్రవర్తి, విశ్వవిద్యాలయాల అధ్యాపకులు రంగనాథన్, కుమార్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

28% జిఎస్‌టితో ఆన్‌లైన్ గేమింగ్ నిర్వీర్యం

- అష్నీర్ గ్రోవర్ విమర్శలు

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ గేమింగ్‌పై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) విధించడాన్ని భారత్ పే సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ తప్పుబట్టారు. జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయించిన హెచ్చు పన్ను విధానం వల్ల గేమింగ్ రంగం నిర్వీర్యం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్య ఎదుగుతున్న గేమింగ్ రంగానికి సవాల్‌గా మారనుందన్నారు. తమ గొంతును బలంగా వినిపించేందుకు టెక్ స్టార్టప్ వ్యవస్థాపకులు రాజకీయాల్లోకి రావాలని గ్రోవర్ పేర్కొనడం విశేషం.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73712667	శ్రీకాంత్ నేలకుధిటి	16-09-22	80236	0189-గుంటూరు	20-07-2023 3.30 PM
2	72201671	మాదిరెడ్డి దొరబాబు	11-09-19	745095	0426-కాకినాడ	20-07-2023 3.30 PM
3	73586587	వేమిరెడ్డి విష్ణువర్ధన్	27-06-22	85000	0473-నెల్లూరు	20-07-2023 3.30 PM
4	73188086	డక్కా సునీల్	19-08-21	75000	0473-నెల్లూరు	20-07-2023 3.30 PM
5	73511241	అట్ల పెంచల నరసింహులు	05-05-22	54000	0473-నెల్లూరు	20-07-2023 3.30 PM
6	73288687	చింతపల్లి శ్రీనివాస్	26-10-21	53000	0473-నెల్లూరు	20-07-2023 3.30 PM
7	73258780	బి గోపీనాథ్	01-10-21	114000	0704-కడప	20-07-2023 3.30 PM
8	72889519	కడారి సూరిబాబు	25-01-21	125000	0741-తణుకు	21-07-2023 3.30 PM
9	73481394	ఎస్ ఎండి అబ్దుల్లా	12-04-22	62500	0742-కర్నూలు	20-07-2023 3.30 PM
10	73488248	గంగి సురేశ్‌కుమార్	19-04-22	44000	0995-నంధ్యాల	21-07-2023 3.30 PM
11	73672058	రాగుల శ్రీనివాసులు	23-08-22	242000	1013-ప్రొద్దుటూరు	21-07-2023 3.30 PM
12	73797084	కొండ్రుపాటి రాజశేఖర్	08-11-22	65000	1034-నరసరావుపేట	24-07-2023 3.30 PM
13	73953686	కాసి బాబు వడ్లమూడి	24-01-23	87000	1456-ఏలూరు రోడ్డు - విజయవాడ	20-07-2023 3.30 PM
14	73548199	సుంకర విజయ కుమార్	31-05-22	65000	1456-ఏలూరు రోడ్డు - విజయవాడ	20-07-2023 3.30 PM
15	73779447	విజయ కుమార్ సుంకర	29-10-22	56000	1456-ఏలూరు రోడ్డు - విజయవాడ	20-07-2023 3.30 PM
16	73731210	విజయకుమార్ సుంకర	27-09-22	48000	1456-ఏలూరు రోడ్డు - విజయవాడ	20-07-2023 3.30 PM
17	73542255	దాసరి నరసింహారావు	26-05-22	115000	1624-పిడుగురాళ్ల	24-07-2023 3.30 PM
18	74083884	ముదడ్ల కిరణ్‌కుమార్	28-03-23	42500	2195-పార్వతీపురం	20-07-2023 3.30 PM
19	73938353	షేక్ సయ్యద్ జాన్	18-01-23	108000	2259-మాచెర్ల	21-07-2023 3.30 PM
20	73727409	సాంద్ర అనూష	26-09-22	80800	2259-మాచెర్ల	21-07-2023 3.30 PM
21	73588663	జూటూరి నాగ లక్ష్మి	21-07-22	40000	2413-కృష్ణానగర్-విజయవాడ	20-07-2023 3.30 PM
22	73185521	బి గురుచరణ్ ప్రసాద్	18-08-21	315000	2703-KT రోడ్డు-తిరుపతి	21-07-2023 3.30 PM
23	73319639	తోకల దేవేంద్ర	22-11-21	69000	2703-KT రోడ్డు-తిరుపతి	21-07-2023 3.30 PM
24	74023332	రామసాని విష్ణు వర్ధన్	27-02-23	135800	2825-గాంధీ పార్క్-గుంటూరు	20-07-2023 3.30 PM
25	73392402	దాడినబోయిన గోపాలరావు	24-01-22	49200	2825-గాంధీ పార్క్-గుంటూరు	20-07-2023 3.30 PM
26	73316006	బోడేపూడి శ్రీరామ్	18-11-21	20000	2825-గాంధీ పార్క్-గుంటూరు	20-07-2023 3.30 PM
27	73761980	గొల్లు మహేష్ బాబు	17-10-22	13000	2948-నర్సీపట్నం	21-07-2023 3.30 PM
28	73790720	ఆదికేశవ రెడ్డి పండికుంట	04-11-22	60000	2963-పీలేరు	24-07-2023 3.30 PM
29	73666924	మోడీ రాకేష్ కుమార్	20-08-22	130000	2993-గిద్దలూరు	24-07-2023 3.30 PM
30	74056545	ఎస్ విజయ భాస్కర్	15-03-23	26700	3347-పలమనేరు	24-07-2023 3.30 PM
31	73017612	రెడ్డిపోగు రంజనీ దేవి	23-04-21	122000	3991-MVP కాలనీ-విశాఖపట్నం	20-07-2023 3.30 PM
32	73867594	తోకల శివరాముడు	14-12-22	118000	8689-శ్రీశైలం	24-07-2023 3.30 PM
33	74088555	వడ్డాది తరుణ్ కుమార్	29-03-23	202000	9610-రింగ్‌రోడ్ విజయనగరం	21-07-2023 3.30 PM
34	74101838	వడ్డాది తరుణ్ కుమార్	05-04-23	70200	9610-రింగ్‌రోడ్ విజయనగరం	21-07-2023 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-07-2023

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

అంగన్‌వాడీల ఆక్రందన

అంగన్‌వాడీలు తమ న్యాయమైన కోర్కెల సాధనకు జిల్లా కలెక్టరేట్ల ఎదుట సోమ, మంగళవారాల్లో చేపట్టిన 36 గంటల ధర్నాలు విజయవంతమయ్యాయి. వేలాదిగా కదిలొచ్చి వంట వార్పు, రాత్రి బస చేసి తమ ఆక్రందనను వెళ్లబోసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని రెండవ రోజూ కలెక్టరేట్ల ముట్టడి, రాస్తారోకోలు, ధర్నాలతో హోరెత్తించారు. తొలి రోజు ఉగ్గబట్టుకున్న ప్రభుత్వం మరుసటి రోజు అంగన్‌వాడీలపై ఉక్కుపాదం మోపింది. మహిళలని, ప్రభుత్వ ఉద్యోగులని కూడా చూడకుండా పోలీస్ నిర్బంధం ప్రయోగించింది. దాష్టీకాలకు, అరెస్టులకు ఒడిగట్టింది. భీమవరం, విశాఖ వంటి చోట్ల పురుష పోలీసులు మహిళా ఆందోళనకారుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన దృశ్యాలు మీడియాముఖంగా సాక్షాత్కరించాయి. తోపులాటలతో పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీలు సొమ్మసిల్లి పడిపోయారు. ధర్నాలకు వెళ్లకుండా పై అధికారుల ద్వారా బెదిరించిన ఉదంతాలనేకం. వాటన్నింటినీ అధిగమించి అదరకుండా బెదరకుండా ఆందోళనల్లో కదం తొక్కడం అంగన్‌వాడీల్లో పోరాట పటిమను తెలుపుతుంది.

అంగన్‌వాడీల డిమాండ్లు గొంతెమ్మ కోర్కెలు కాదు. ధరల పెరుగుదల నేపథ్యంలో వేతనాలు పెంచమంటున్నారు. ఉద్యోగ భద్రత కల్పించమంటున్నారు. గ్రాట్యుటీ, పింఛను వంటి రిటైర్మెంట్ బెనిఫిట్లు, కారుణ్య నియామకాలు కోరుతున్నారు. తమకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయమంటున్నారు. ఎన్ని సార్లు రోడ్డెక్కి నినదించినా ప్రభుత్వాలు కనికరించట్లేదు. అంగన్‌వాడీల వేతనాలను యుపిఎ-2 ప్రభుత్వం 2011లో పెంచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు రూపాయి పెంచలేదు. కార్యకర్తకు నెలకు రూ. 3 వేలు, మినివర్కర్, ఆయాలకు 1,500.. ఇప్పటికీ కేంద్రం ఇచ్చేదంతే. ఎన్నికలకు ముందు 2018లో దీపావళి కానుక అంటూ ప్రధాని మోడీ 1,500, 1,250, 750 చొప్పున పెంచుతామని జివో కూడా ఇచ్చారు. ఇప్పటి వరకు అతీగతీ లేదు. ఈ కాలంలో నిత్యావసరాలతో సహా అన్నింటి ధరలూ పెరిగిన తరుణంలో ఎప్పుడో పుష్కరకాలం నాడు నిర్ణయించిన వేతనాలతో అంగన్‌వాడీలెలా బతుకుతారు? ఇదిలా ఉండగానే, నూతన విద్యా విధానం, ప్రైవేటీకరణ, ఏ మూలకూ సరిపోని బడ్జెట్ ప్రతిపాదనలతో మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తోంది. గర్భిణీలు, బాలింతలు, బాలలకు కాస్తో కూస్తో ఆహారం అందిస్తున్న ఐసిడిఎస్ వ్యవస్థ బక్కచిక్కిపోతే భావి భారత భవిష్యత్తు ప్రమాదంతో పడుతుంది. వయసుకు తగ్గ బరువు, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు మన దేశంలో చాలా ఎక్కువ. పిల్లల్లో పోషకాహార లోపం సమస్యలూ ఎక్కువే. ఆకలి సూచీలో మన దేశం ఎక్కడో అట్టడుగున 107వ స్థానంలో కునారిల్లుతోంది. ఈ పరిస్థితుల్లో ఐసిడిఎస్ వంటివి ఇంకా పటిష్టం కావాల్సి ఉండగా కుదించడం అమానవీయం.

అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్నేహపూర్వకంగా ఏమీ లేదు. తెలంగాణాలో కంటే ఎక్కువ జీతం ఇస్తామని ఎన్నికలకు ముందు వైసిపి హామీ ఇచ్చింది. అధికారంలోకొచ్చాక అప్పటి వరకు కార్యకర్తకు 10,500 ఇస్తుండగా వెయ్యి కలిపి 11,500, మినివర్కర్లు, ఆయాలకు 6 వేల నుంచి 7 వేలకు పెంచింది. తెలంగాణలో 2021 పే-రివిజన్ నుంచే 13,650, 7,800 చేశారు. హామీ ప్రకారం అంతకంటే ఎక్కువ జీతం ఇక్కడివ్వాలి. ఆ ఊసే లేదు. గుర్తు చేస్తే అంగన్‌వాడీలపై సర్కారు విరుచుకుపడుతోంది. పైగా ఆదాయపరిమితి దాటారని 'అమ్మఒడి' సహా అన్ని ప్రభుత్వ పథకాలకూ అంగన్‌వాడీలను అనర్హులుగా ప్రకటించింది. కేంద్ర 7వ వేతన సంఘం సిఫారసుల మేరకు కనీస వేతనం 26 వేలివ్వాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలి. వీటినే అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు. 'జగనన్న సంపూర్ణ పోషణ' మెనూ ఛార్జీలు, పెండింగ్ పెట్టిన టిఎ బిల్లులు, సెంటర్ల అద్దెలు, పెరిగిన గ్యాస్ ధరలకనుగుణంగా చెల్లింపులు, ఇవి అంగన్‌వాడీల ఇంట్లోకి కాదు. పేదల పోషకాహారం కోసం. రాష్ట్రంలో అంగన్‌వాడీల పోరాటానికి ఘనమైన చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన టిడిపి ప్రభుత్వానికి కాలక్రమంలో తగిన గుణపాఠం నేర్పారు. సీమాంధ్రలోనూ టిడిపి ప్రభుత్వంలో మార్పేమీ రాలేదు. అంగన్‌వాడీల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తే వైసిపి ప్రభుత్వానికీ బుద్ధి చెబుతారు.

మహనీయుని మాట

కర్మ నుదిటి రాత, పూర్వ జన్మ సుకృతం అనే నమ్మకాలు దేశ ప్రగతికి అవరోధం.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య,
భారత ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు.

విద్యుత్ సంస్కరణల ప్రయోగశాల ఆంధ్రప్రదేశ్

సమస్య

వి. రాంభూపాల్

కేంద్ర ప్రభుత్వం 'విద్యుత్ బిల్లు-2022' పేరుతో తీసుకురానున్న విద్యుత్ సంస్కరణలకు మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రయోగశాలగా మారింది. 2004కు ముందు టిడిపి ప్రభుత్వ కాలంలో విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ ప్రయోగాలు జరిగాయి. నాడు నేరుగా ప్రపంచబ్యాంకు ఆదేశాలు అమలు చేయగా, నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదేశాలను అమలు చేస్తున్నారు. వినాశకరమైన విద్యుత్ సంస్కరణలకు నాడు, నేడు మన రాష్ట్రమే ప్రయోగశాలగా మారడం విషాదకరం. తెలుగుదేశం, వైసిపి పార్టీలు పరస్పరం ఎంత తీవ్రంగా వాదించుకుంటున్నప్పటికీ వీటి ఆర్థిక విధానాలు ఒకటే అనేందుకు బలమైన నిదర్శనం విద్యుత్ సంస్కరణలను ఇద్దరూ ఒకేలా అమలు చేయడం. నాడు ప్రపంచ బ్యాంకు ఆదేశాలను, నేడు కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలను దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా అమలు చేసింది అప్పుల కోసం, ప్రైవేట్ కంపెనీల లాభాల కోసం.

రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ భారాలు

1998 వరకు ఒకటిగా వున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు (ఎపిఎస్‌ఈబి) ను టిడిపి ప్రభుత్వం ముక్కలు చేసింది. ఇలా చేసినందుకు ప్రపంచ బ్యాంకు విద్యుత్ రంగ పునర్వ్యవస్థీకరణ పేరుతో రూ. 100 కోట్ల డాలర్ల రుణాన్ని ఇచ్చింది. అప్పటి వరకు విద్యుత్ కొనుగోలు ధరల నిర్ణయాధికారం రాష్ట్ర విద్యుత్ బోర్డుకే ఉండేది. ఈ బోర్డుకు ప్రభుత్వం జవాబుదారీగా వుండేది. అందువల్ల విద్యుత్ చార్జీలు పెంచితే ప్రభుత్వం పెంచినట్లుగా వుండేది కాబట్టి ఆ పని చేయడానికి ప్రభుత్వాలు భయపడేవి. సంస్కరణలలో భాగంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ద్వారా విద్యుత్ చార్జీలను పెంచడం జరుగుతుంది. విద్యుత్ సంస్కరణల వల్ల నాణ్యమైన కరెంట్, సరసమైన ధరకే అందుబాటులో వుంటుందన్నారు. నాణ్యత ఎంత బాగా వుందో ఇటీవల అనంతపురం జిల్లా బత్తలపల్లి మండలంలో జరిగిన విద్యుత్ ప్రమాదమే నిదర్శనం. హైటెన్షన్ విద్యుత్ తీగలు తెగి కూలీలు వెళ్తున్న ఆటో మీద పడి ఎనిమిది మంది మరణించారు. దీనికి కారణం ఆ తీగలను ఉడతలు కొరికేశాయని అధికారులు ప్రకటించారు. ఇదీ నాణ్యత! 2004 నుండి 2014 నాటికి పెరిగిన యూనిట్ ధర వల్ల రూ. 28,835 కోట్ల అదనపు భారం వినియోగదారుల మీద పడింది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఇంధన సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో గత నాలుగు సంవత్సరాల్లో రూ.25 వేల కోట్ల భారం వేసింది. విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రస్తుతం అవుతున్న ఖర్చులో దాదాపు 80 శాతం విద్యుత్ కొనుగోలు కోసం ఖర్చు అవుతుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ బిల్లు వల్ల రాష్ట్రంలో దళితులకు, పేదలకు అందుతున్న విద్యుత్ సబ్సిడీలు పూర్తిగా రద్దు అవుతాయి. వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్ మాయమవుతుంది. అదానీ సంస్థకు రూ.68 వేల కోట్ల కాంట్రాక్టు కోసం గృహాలకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారు. ఫోన్‌లకు రీచార్జీ మొత్తం వేసుకున్నట్లు ముందస్తుగా డబ్బులు చెల్లించి విద్యుత్ కొనడం ఈ విధానంలో భాగం. ఇలా రైతులు చెల్లించాల్సిన డబ్బును మేము చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం కపటత్వం. గ్యాస్ సబ్సిడీ ఏమైందో ప్రజలకు అనుభవమే.



నాడు నేరుగా ప్రపంచబ్యాంకు ఆదేశాలు అమలు చేయగా, నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదేశాలను అమలు చేస్తున్నారు. వినాశకరమైన విద్యుత్ సంస్కరణలకు నాడు, నేడు మన రాష్ట్రమే ప్రయోగశాలగా మారడం విషాదకరం. తెలుగుదేశం, వైసిపి పార్టీలు పరస్పరం ఎంత తీవ్రంగా వాదించుకుంటున్నప్పటికీ వీటి ఆర్థిక విధానాలు ఒకటే అనేందుకు బలమైన నిదర్శనం విద్యుత్ సంస్కరణలను ఇద్దరూ ఒకేలా అమలు చేయడం. నాడు ప్రపంచబ్యాంకు ఆదేశాలను, నేడు కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలను దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా అమలు చేసింది అప్పుల కోసం, ప్రైవేట్ కంపెనీల లాభాల కోసం.

అదనపు అప్పు కోసం

మన రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కేంద్ర బిజెపి విధానాలను పోటీలు పడి బలపరుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో వుంది. ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకొని విద్యుత్ సంస్కరణలను మన రాష్ట్రంలో వేగంగా కేంద్రం అమలు చేయిస్తుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 322 రోజుల పాటు మన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేబదుళ్ల కింద చేసిన మొత్తానికి వడ్డీ కింద రూ. 111.72 కోట్లు కట్టాల్సి వచ్చిందని కాగ్ నివేదిక తెలిపింది. 2021-22 చివరి నాటికి మొత్తం రాష్ట్రం అప్పు రూ. 3,72,503 కోట్లు. నిబంధనలకు మించి అప్పు కావాలంటే విద్యుత్ సంస్కరణలను అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేస్తుంది. 2021-22 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలను బాగా అమలు చేసిన పది రాష్ట్రాలకు రూ. 28,204 కోట్లు అదనపు అప్పులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. మన రాష్ట్రంలో అమలవుతున్న విద్యుత్ సంస్కరణల వల్ల ఈ సంవత్సరం సుమారు రూ. పది వేల కోట్లు అదనపు రుణం పొందే 'భాగ్యం' రాష్ట్ర ప్రభుత్వానికి కలిగింది.

విద్యుత్ (సవరణ) బిల్లు -2022

మనిషి జీవితంలోని అన్ని కోణాలకు విద్యుత్ ఒక ముఖ్యమైన అవసరం. దేశం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధి విద్యుత్ రంగ అభివృద్ధిపై ఆధారపడి వుంది. ఇలాంటి కీలకమైన విద్యుత్ రంగంలో తీసుకువచ్చే మార్పుల గురించి విస్తృతంగా చర్చ జరగాలి. పార్లమెంట్‌తో పాటు, విద్యుత్‌రంగ నిపుణులు, ముఖ్యంగా వినియోగదారులతో విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. కాని కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం తాను తీసుకువచ్చే ఏ బిల్లుల పైనా కూడా పార్లమెంట్‌లో చర్చలు చేయడం లేదు. కొద్దిమంది కార్పొరేట్ అనుకూల వ్యక్తుల సలహాలు, తన మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ ఆశీస్సులు వుంటే చాలనుకుంటుంది. అందుకే గతంలో బిఎస్‌ఎన్‌ఎల్, ఎల్‌ఐసి, విద్యాచట్టం, ప్రస్తుతం ఎలక్ట్రిసిటి రంగం ఏకపక్షంగా ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తుంది. విద్యుత్ (సవరణ) బిల్లు-2003ను సవరించి కొత్త విద్యుత్ చట్టాన్ని తీసుకు రావాలని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రైవేట్ కంపెనీలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నాయి. దీనికి అనుగుణంగా 2014 నుండి కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. 2014లో కొత్త విద్యుత్ బిల్లు పేరుతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 2018లో బిల్లు తీసుకురావడానికి ప్రయత్నించింది. 2020లో మరోసారి కొన్ని సవరణలతో చట్టం చేయాలని చూసింది. ఈ సంవత్సరం పార్లమెంట్ సమావేశ ఎజెండాలో పెట్టకుండానే విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ ప్రయత్నాలను పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు, 13 రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉద్యోగులు ప్రతిఘటిస్తూ వస్తున్నారు. ఈ చట్ట సవరణ ప్రభుత్వ విద్యుత్ విధానానికే కాదు, దేశ భద్రతకు, అభివృద్ధికి ప్రమాదకరమని వారంతా గగ్గోలు పెడుతున్నారు. రాజ్యాంగం ప్రకారం విద్యుత్ రంగం ఉమ్మడి జాబితాలో వుంది. దీనిపై ఏదైనా మార్పులు చేయాల్సి వస్తే రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కాని వీటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా విద్యుత్ సవరణలు తీసుకురావాలని గత తొమ్మిది సంవత్సరాలుగా బిజెపి ప్రయత్నాలు చేస్తున్నది. విద్యుత్ బిల్లు ఇంకా చట్టం కాకపోయినా అందులోని కీలకమైన వాటిని అమలు చేసేటట్లు రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి చేస్తున్నది.

విద్యుత్ సవరణలు ఎవరి కోసం?

2001 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 44 శాతం కుటుంబాలకు విద్యుత్ అందుబాటులో లేదని, భవిష్యత్ అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పత్తి జరగడంలేదని, వినియోగదారులు నాణ్యమైన విద్యుత్ పొందాలంటే ప్రస్తుతం వున్న ప్రభుత్వ విద్యుత్ రంగానికి పోటీ వుండాలని, ప్రస్తుతం ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థల్లో అసమర్థత వుందని, వాణిజ్య విధానం లేదని సాకులు చెప్పి విద్యుత్ సవరణలు చేస్తున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలుగా పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిలోకి పెద్ద సంఖ్యలో ప్రైవేట్ కంపెనీలు వచ్చాయి. ప్రస్తుతం వీటి ఉత్పత్తి 1.30 లక్షల మెగావాట్లు. ప్రైవేట్ కంపెనీలతో కేంద్రం చేసుకున్న ఒప్పందాల ప్రకారం 2030 నాటికి 4,30,000 మెగావాట్లకు విద్యుత్ ఉత్పత్తి పెరుగుతుంది. మన రాష్ట్రంలో 2015 లో సౌర విద్యుత్ ఉత్పత్తి 279 మెగావాట్లు కాగా, 2022 నాటికి 4,390.48 మెగావాట్లు, పవన విద్యుత్ ఉత్పత్తి 4,096.65 మెగావాట్లు. ఈ మొత్తం విద్యుత్ ఉత్పత్తి అమ్మకం జరపడానికి సరఫరా, పంపిణీలలో కూడా ప్రైవేట్ సంస్థలు రావాలి. అందుకు విద్యుత్ 2003 చట్టం అడ్డుపడుతుంది కనుక దాన్ని సవరించాలి. అందుకోసమే ప్రస్తుత విద్యుత్ సవరణలు. విద్యుత్ సరఫరా చేసే సంస్థలు వినియోగదారులకు ప్రభుత్వ, ప్రైవేట్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు అందుబాటులో వుంటాయి. దీనివల్ల వినియోగదారులకు ఏది ఇష్టమైతే దాని నుండి విద్యుత్‌ను కొని లాభపడవచ్చు అని విషపు గుళికలను తీపి పూతతో మింగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయి. ప్రైవేట్ సంస్థలు చేస్తామంటున్న విద్యుత్ సరఫరా కోసం వారు లైన్లు, స్థంభాల లాంటివేవీ ఏర్పాటు చేయరట! అనేక దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ విద్యుత్ సంస్థల ద్వారా కష్టనష్టాలతో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సృష్టించుకున్న లైన్లు, స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ప్రైవేట్ సంస్థలు యథేచ్ఛగా ఉపయోగించుకోవడానికి 2022 విద్యుత్ సవరణ చట్టం చేస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త!

/వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

జనవాక్యం

రెగ్యులర్ టీచర్లను నియమించరే....

రాష్ట్రంలో ప్రాథమిక స్థాయిలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఉపాధ్యాయుల మీద ఒత్తిడి పెరుగుతోంది. డబుల్ టీచర్ స్కూళ్లు కూడా ఉన్నాయి. వీటిలో కేవలం ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు. సింగిల్ టీచర్ స్కూళ్లలో ఆ టీచర్, డబుల్ టీచర్ స్కూళ్లలో ఇద్దరు టీచర్లలో ఒకరు లేదా ఇద్దరు సెలవు పెడితే ఆ ప్రభావం విద్యార్థుల చదువుపై తీవ్రంగా పడుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యాసంస్కరణలకు తోడు మధ్యాహ్న భోజనం, ఇతర కార్యక్రమాల కారణంగా టీచర్లు ఒత్తిడికి గురవుతున్నారు. మామూలు స్కూళ్లలో అయితే ఓ టీచర్ సెలవు పెట్టినా మరో టీచర్‌తో నడిపించే పరిస్థితి ఉంటోంది. కానీ సింగిల్, డబుల్ టీచర్ స్కూళ్లలో మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో ఉన్నతాధికారులు ఆ యా టీచర్లకు సెలవులు నిరాకరిస్తున్నారు. దీంతో వారు చెప్పకుండానే మానేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అనే వ్యవస్థను గతంలో తీసుకొచ్చారు. ఇది కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. దీంతో ఇప్పటికే ఉన్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌ను క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లుగా మారుస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీరికి తమ పరిధిలో ఉన్న కనీసం మూడు నుంచి నాలుగు స్కూళ్లను అప్పగించాలని నిర్ణయించారు. ఈ పరిధిలో ఎక్కడ టీచర్ సెలవు పెట్టినా వీరు ఆ యా స్కూళ్లకు వెళ్లి బోధన కొనసాగించాల్సి ఉంటుంది. త్వరలో ప్రభుత్వం వీరి కోసం ఓ మొబైల్ యాప్ తెస్తోంది. అందులో ఎక్కడ టీచర్ లేకపోతే అక్కడ వీరిని కేటాయిస్తారు. గతంలో కూడా సింగిల్ టీచర్ స్కూళ్ళలో ఉపాధ్యాయులు సెలవులు పెట్టినపుడు సిఆర్పీలను స్కూళ్లకు విధులు కేటాయించినపుడు కేవలం విద్యార్థులకు హాజరు వేసి, మధ్యాహ్న భోజనం నిర్వహించి వెళ్లిపోయిన సందర్భాలు ఎన్నో చూశాం. ఈ నేపథ్యంలో సిఆర్పీలను క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్‌గా పేరు మార్చి బోధన విధులు కేటాయించడం వల్ల విద్యార్థులకు జరిగే మేలు పెద్దగా ఉండకపోవచ్చు. కావున పూర్తిగా రెగ్యులర్ టీచర్లను నియమించాలి. అప్పుడు మాత్రమే విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.

- వాసిలి సురేష్,
సెల్ : 9494615360

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఉమ్మడి పౌర స్మృతి-బిజెపి ద్వంద్వ వైఖరి

విశ్లేషణ

బృందా కరత్

ఒక దేశానికి ఒక చట్టం అంటూ ఏకరూపత (యూనిఫార్మిటీ) వుండాల్సిన అవసరం గురించి ప్రధాని, బిజెపి నేతలు అనర్గళంగా ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరోపక్క నాగాలాండ్‌లో మహిళల హక్కులపై బిజెపి కపట ప్రేమ ఒలకబోస్తున్నది.

నాగాలాండ్ ఉదాహరణ

నాగాలాండ్‌లో 2012 నుండి స్థానిక సంస్థల ఎన్నికలు లేవు, మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు ఇవ్వడానికి నాగా గ్రూపుల్లో అనేక గ్రూపులు వ్యతిరేకించడమే ఇందుకు కారణం. మహిళలకు రిజర్వేషన్లు అనేది నాగా సాంప్రదాయ చట్టాలకు వ్యతిరేకమని వారు భావిస్తున్నారు. కానీ, నాగా మహిళా సమాఖ్య నాయకత్వంలో నాగా మహిళలు మూడో వంతు రిజర్వేషన్‌ను బలంగా కోరుతున్నారు. ఇందుకు దేశవ్యాప్తంగా మహిళా సంఘాల మద్దతు కూడా వుంది. ఇదంతా పురుషాధిపత్య భావన తప్ప నాగా సాంప్రదాయ చట్టాల్లో ఇటువంటి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఏమీ లేదని వారు పేర్కొంటున్నారు. దీనిపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అఫిడవిట్‌ను సమర్పించడం లేదంటూ గత కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది. ఇది మహిళల హక్కులకు సంబంధించిన అంశమన్నది స్పష్టం. 'ముస్లిం కూతుళ్ళ' గురించి ఎంతగానో ఆందోళన చెందే ప్రధాని 'నాగా కూతుళ్ళ'పై పూర్తిగా మౌనం వహించారు. దీనివల్లే వారికి రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ హక్కు నిరాకరించబడుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు దీనిపై మౌనంగా వుంది? ఈ ఏడాది ఏప్రిల్‌లో, ఎన్నికలు ముగిసిన వెంటనే, బిజెపి భాగస్వామిగా గల కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం, స్థానిక సంస్థల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ హక్కును నిరాకరిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టింది బిజెపి నేతే. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు తెమ్‌జెన్ ఇమ్నా తమ ప్రభుత్వ చర్యను సమర్థించారు. గిరిజన సంస్థలతో చర్చించేందుకు మరింత సమయం అవసరమని అన్నారు. బిజెపికి అనుకూలంగా వుంటే, ద్వంద్వ వ్యవస్థ మంచిది, కానీ ఒక ప్రత్యేక కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకోవాలని భావిస్తే మాత్రం వారు ఒక చట్టం గురించి మాట్లాడతారు!



ఈ నాగాలాండ్ ఉదాహరణ ఏం రుజువు చేస్తోంది? మహిళల హక్కుల కోసం ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలన్న బిజెపి సిద్ధాంతంలోని బూటకాన్ని బయటపెడుతోంది. నాగాలాండ్‌లో, మహిళలపై పురుషుల హక్కుల ఏకరూపతనే బిజెపి ఆమోదించింది. 'నాగా కూతుళ్లు' డిమాండ్ చేస్తున్నప్పటికీ మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ ఇవ్వడానికి నిరాకరించింది. రెండవది, నాగాలాండ్‌లో, సాంప్రదాయ చట్టానికి పితృస్వామ్య భావజాలాన్ని భాష్యంగా చెప్పిన ఛాందసవాదులతో బిజెపి జత కట్టింది. ఇక మూడవది, ఈ విషయంలో మార్పు కావాలంటే, అత్యంత ముఖ్యులైన మహిళలతో కలిసి నాగా కమ్యూనిటీతో చర్చలు జరపడం కీలకమైనదని సూచిస్తోంది.

ఈ నాగాలాండ్ ఉదాహరణ ఏం రుజువు చేస్తోంది? మహిళల హక్కుల కోసం ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలన్న బిజెపి సిద్ధాంతంలోని బూటకాన్ని బయటపెడుతోంది. నాగాలాండ్‌లో, మహిళలపై పురుషుల హక్కుల ఏకరూపతనే బిజెపి ఆమోదించింది. 'నాగా కూతుళ్ళ' డిమాండ్ చేస్తున్నప్పటికీ మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ ఇవ్వడానికి నిరాకరించింది. రెండవది, నాగాలాండ్‌లో, సాంప్రదాయ చట్టానికి పితృస్వామ్య భావజాలాన్ని భాష్యంగా చెప్పిన ఛాందసవాదులతో బిజెపి జత కట్టింది. ఇక మూడవది, ఈ విషయంలో మార్పు కావాలంటే, అత్యంత ముఖ్యులైన మహిళలతో కలిసి నాగా కమ్యూనిటీతో చర్చలు జరపడం కీలకమైనదని సూచిస్తోంది.

కుటుంబ చట్టంతో సహా గిరిజన కమ్యూనిటీలకు ప్రత్యేక రక్షణ కల్పించే రాజ్యాంగ నిబంధనలకు ఒకవైపు మద్దతునిస్తూనే, సంస్కరణల ద్వారా కమ్యూనిటీల్లోని మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు హామీ ఇచ్చేలా కమ్యూనిటీల్లో అందరూ కృషి చేయడానికి సిపిఎం మద్దతునిస్తోంది. సాంప్రదాయ చట్టాన్ని రద్దు చేయాలన్నది ఇక్కడ వాదన కాదు, దాన్ని సంస్కరించాలన్నది లక్ష్యం.

పర్సనల్ చట్టాల్లో సంస్కరణలు

పర్సనల్, సాంప్రదాయ చట్టాల్లో సంస్కరణలు అత్యవసరం. నాగాలాండ్ కేసులో చూసినట్లుగా ఏ సంస్కరణలనైనా వ్యతిరేకించే కమ్యూనిటీల్లోని రాజకీయ పలుకుబడి గల వ్యక్తులకు మద్దతిచ్చేది బిజెపి, దాని ప్రభుత్వాలే. చివరకు, చర్చిలో సంస్కరణలు తీసుకురావడానికి సంబంధించి కూడా కన్జర్వేటివ్ అభిప్రాయాలను కలిగివున్న వారి వైపే బిజెపి నిలబడుతోంది. కేవలం ముస్లిం కమ్యూనిటీకి సంబంధించి మాత్రమే బిజెపి, ఆ పార్టీ ప్రభుత్వాలు చాలా దూకుడుగా ఆ కమ్యూనిటీని లక్ష్యం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితి, మతం ప్రమాదంలో పడిందంటూ మతతత్వ ఎజెండాను లేవదీయడానికి, ఎలాంటి మార్పునైనా వ్యతిరేకిస్తూ ప్రజలను సమీకరించడానికి కమ్యూనిటీలోని కన్జర్వేటివ్ శక్తులకు వీలు కల్పిస్తోంది. బిజెపి మెజారిటీవాద రాజకీయ చట్రపరిధి కమ్యూనిటీల్లోని సంస్కరణవాదులను ఆత్మరక్షణ వైపునకు తోయడం వాస్తవం. సంస్కరణలు తీసుకురావాలన్న ముస్లిం మహిళల డిమాండ్లను పరిశీలించడానికి ముస్లిం కమ్యూనిటీల్లోని ఛాందసవాదులు తిరస్కరిస్తున్నారు. పైగా, ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధులుగా తమని తాము ప్రకటించుకునే రాజకీయ శక్తులు ఎన్నడూ ఈ సంస్కరణల అవసరం గురించి మాట్లాడలేదు. పైగా ఇందుకు విరుద్ధంగా అసమానమైన యథాతథ స్థితిని మరింత బలోపేతం చేయడానికి బిజెపి మెజారిటీవాదాన్ని వారు ఉపయోగించుకుంటున్నారు. ఇటువంటి ప్రగతిశీల నిరోధక వైఖరులు లక్షిత ప్రచారంలో బిజెపికి మాత్రమే సాయపడతాయి. అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలకు సమాన హక్కులు కావాలన్న అత్యవసరమైన, వాస్తవికమైన అంశం నుండి దృష్టి మళ్ళించాలని కోరే భిన్న ధోరణులను వ్యతిరేకించడం అన్నిటికంటే తక్షణ అవసరంగా వుంది. చారిత్రకంగా ఇది అత్యంత వివాదాస్పదమైన అంశం. ఎందుకంటే అంతిమ విశ్లేషణలో మహిళలను నియంత్రించడంపై, కుటుంబంలో మహిళల పరాధీనతపై ఇది ఆధారపడి వుంది. ఛాందసవాద శక్తులతో ఎలాంటి రాజీ వుండబోదు. కానీ సంస్కరణల క్రమాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు గాను కమ్యూనిటీల్లో యంత్రాంగాలను ఏర్పాటు చేయాల్సి వుంది. ఈ ప్రక్రియకు సిపిఎం కట్టుబడి వుంది. ముస్లిం మహిళలతో సహా వివిధ కమ్యూనిటీల్లో పర్సనల్ చట్టాల్లో (పర్సనల్ చట్టాల్లోనివన్నీ పురుషులు రూపొందించిన భాష్యాలే) మహిళా వ్యతిరేక సాంప్రదాయాలు, పద్ధతులకు స్వస్తి పలకాలన్న మహిళల డిమాండ్‌కు మద్దతునిస్తోంది.

గోవా పౌర స్మృతి ఒక ఉదాహరణ

గోవా పౌర స్మృతి గురించి బిజెపి అదేపనిగా ఊదరగొడుతోంది. ఇటీవల, ఉత్తరాఖండ్‌లో ఒక బహిరంగ సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో యుసిసిని రూపొందించేందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నందుకు అభినందించారు. "గోవాలో యుసిసి వున్నట్లైతే, దేశంలోని మిగిలిన భాగంలో ఎందుకు వుండకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. కానీ ఆయన ఇటువంటి ప్రకటన చేయడానికి ముందు వాస్తవాలను అధ్యయనం చేయాలి. వాస్తవానికి, అటువంటి కోడ్ ఎందుకు పనిచేయదో చెప్పడానికి గోవా సివిల్ కోడ్ మంచి ఉదాహరణ. కొన్ని రంగాల్లో గోవా ఉమ్మడి పౌర స్మృతిలో ఉమ్మడి చట్టాలు వర్తిస్తాయి. కానీ ఇతర పలు రంగాల్లో మాత్రం వివిధ కమ్యూనిటీల కుటుంబ చట్టాల ప్యాకేజీగా వుంటాయి. ఇవి అసమానంగా వుంటాయి. ఉదాహరణకు, వివాహ రుజువుకు సంబంధించి కేథలిక్కులకు విడిగా నిబంధనలు వుంటాయి. చర్చిలో వివాహం చేసుకున్న వారిని పౌర చట్టంలోని విడాకుల నిబంధనల కింద మినహాయించారు. ముస్లింలు బహు భార్యత్వ వివాహాలను చేసుకోలేరు. నిర్దిష్ట పరిస్థితుల్లో, హిందూ పురుషులను బహు భార్యత్వాన్ని కలిగి వుండేందుకు అనుమతించారు. "ది జెంటిల్ హిందూ కస్టమ్స్ అండ్ యూసేజెస్ కోడ్"గా పిలవబడే గోవా కోడ్‌లో విడిగా వున్న సెక్షన్ కింద ఇది అనుమతించారు. ఇందులోని నిబంధనలు అత్యంత తిరోగమన ధోరణిలో వుంటాయి. హిందూ మహిళ 25 ఏళ్ళలోగా బిడ్డను కనకపోయినా లేదా 30 ఏళ్ళలోగా కొడుకును కనకపోయినా ఆ భర్త రెండో వివాహం చేసుకోవచ్చు. ఒకవేళ హిందూ మహిళ వ్యభిచారానికి పాల్పడితే ఆ కారణంతో విడాకులు కోరవచ్చు. కానీ పురుషుడు గనక ఆ పనే చేస్తే విడాకులకు అది కారణం కాదు. అందుకే బిజెపి గోవా కోడ్‌ను ఉటంకిస్తోందా? వారే ఇప్పుడు అక్కడ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అటువంటపుడు మహిళా వ్యతిరేక నిబంధనలు ఇంకా ఎందుకు చట్టంగా వున్నాయి? కనుక గోవా కోడ్ అనుభవం కూడా అదే చెబుతోంది. కొన్ని సందర్భాల్లో మహిళల హక్కులకు సంబంధించి మూకుమ్మడి చట్టంలో నిర్ణయించిన సమాన ప్రమాణం/కొలబద్ద అత్యంత అధ్వాన్నమైంది కావచ్చు. రెండో అంశమేమంటే ఆ గోవా కోడ్ కూడా ఇతర పౌర చట్టాలను పరిగణనలోకి తీసుకోవలసే వచ్చింది. తమ కమ్యూనిటీల్లో సామాజిక, చట్టపరమైన సంస్కరణల కోసం, అలాగే మహిళల కోసం అన్ని కమ్యూనిటీలకు చెందిన మహిళలు, వారి సంఘాలు సాహసోపేతంగా సాగించిన పోరాటాల ద్వారా సిపిఎం వైఖరి ఏమిటనేది తెలియచేయబడింది. మహిళలకు సంబంధించి సమాన హక్కులు వంటి కీలకమైన అంశాన్ని మతపరమైన అంశంగా మార్చడానికి, ఉమ్మడి పౌర స్మృతి పేరుతో సమాజాన్ని చీల్చడానికి, బిజెపి చేస్తున్న ప్రయత్నాలను సిపిఎం వ్యతిరేకిస్తోంది. సిపిఎంకి సంబంధించినంతవరకు, అన్ని కమ్యూనిటీల్లోని మహిళలకు సమాన హక్కులు అనేది కీలకమైన ప్రశ్న. ఏకరూపత సమానత్వంతో సమానం కాదు. దీనిపై పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళడానికి 21వ లా కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రాతిపదికగా చేసుకోవాలి. ఈ నివేదికను చర్చించడానికి ఎందుకు తిరస్కరిస్తున్నారో భారత ప్రజలకు బిజెపి ప్రభుత్వం తెలియచేయాలి.

/వ్యాసకర్త సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు/

/వ్యాసం మొదటి భాగం నిన్నటి సంచికలో ప్రచురితమైంది/

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండరు ప్రకటన నం. 16-2023 తేది: 11.07.2023. PUB/0763

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజినీర్/కో-ఆర్డినేషన్/గుంతకల్ వారు, దిగువ పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.నం.:01. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-సౌత్-1426. **పని వివరణ:** డిఇఎన్/సౌత్ పరిధి: జిడిఆర్- ఆర్‌యు సెక్షన్: ఎడిఇఎన్/ ఆర్‌యు సబ్ డివిజన్‌లో సిటిఆర్(ఎస్)- 11.547 కి.మీ.లు,టిఆర్ఆర్ (ఎస్)-0.82కి. మీ.లు, టిఆర్ఆర్(పి)-3.402 కి.మీ.లు, టిటిఆర్ఆర్ (ఎఫ్ఎస్+ టిడబ్ల్యుఎస్+ డబ్ల్యుసిఎస్ఎంసి -6సెట్స్, ఎఫ్ఎస్+ టిడబ్ల్యుఎస్-1సెట్, టిఎస్ఆర్+ డబ్ల్యుసిఎంఎస్‌సి- 6సెట్స్)- 13 సెట్స్, టిబిఆర్(మిషన్)- 16.304కి.మీ.లు మరియు టిఎఫ్ఆర్ (అన్ని ఫిట్టింగులు)- 6.412కి.మీ.లు. **ప్రకటిత విలువ:** రూ.3,76,99,669.03 పై.లు, **ధరావత్తు:** రూ.3,38,500.00 పై.లు.

క్ర.నం.: 02. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-సౌత్-1427. **పని వివరణ:** డిఇఎన్/ సౌత్ పరిధి: ఆర్‌యు-జివై & వైఎ-ఎన్‌డిఎల్ సెక్షన్: ఎడిఇఎన్/హెచ్‌యక్స్& ఆర్‌జెపి సబ్ డివిజన్‌లో సిటిఆర్(ఎస్)- 3.342కి.మీ.లు, టిఆర్ఆర్(ఎస్)- 1.55 కి.మీ.లు, టిటిఆర్ఆర్ (ఎఫ్ఎస్+ టిడబ్ల్యుఎస్+ డబ్ల్యుసిఎస్ఎంసి -15సెట్స్, టిఎస్ఆర్+ టిడబ్ల్యుఎస్-3సెట్స్)-18సెట్స్, టిబిఆర్ (మిషన్)- 23.941కి.మీ.లు, టిబిఆర్ (పి& సి)-50 సెట్స్, టిడబ్ల్యుఆర్- 2.258కి.మీ.లు, టిఎఫ్ఆర్ (ప్యాడ్స్ మాత్రమే)-3.901కి.మీ.లు మరియు టిఎఫ్ఆర్ (అన్ని ఫిట్టింగులు)- 9.568కి.మీ.లు **ప్రకటితవిలువ:** రూ.3,78,49,089.18 పై.లు, **ధరావత్తు:** రూ.3,39,300.00 పై.లు.

క్ర.నం.: 03. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-సౌత్-1428. **పని వివరణ:** డిఇఎన్/సౌత్ పరిధి: ఆర్‌యు-జివై సెక్షన్: ఎడిఇఎన్/హెచ్‌యక్స్ సబ్-డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/హెచ్‌యక్స్ సెక్షన్ లో కి.మీ. 293.800 నుండి కి.మీ. 298.000 = 4.20కి.మీ.లు త్రూ ఫార్మేషన్ ట్రీట్మెంట్. **ప్రకటిత విలువ:** రూ.4,66,13,966.89 పై.లు, **ధరావత్తు:** రూ.3,83,100.00 పై.లు.

క్ర.నం.: 04. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-సౌత్-1429. **పని వివరణ:** డిఇఎన్/సౌత్ పరిధి: ఆర్‌యు-జివై సెక్షన్: ఎడిఇఎన్/హెచ్‌యక్స్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/వైఎ సెక్షన్‌లో కి.మీ.: 303.000 నుండి కి.మీ.: 305.70= 2.70కి.మీ.లు (డౌన్ లైన్)& కి.మీ.: 303.000 నుండి కి.మీ. 304.000 = 1.00కి.మీ.లు (అప్ లైన్), మొత్తం పొడవు 3.70కి.మీ.లు **ప్రకటిత విలువ:** రూ.4,85,50,234.93 పై.లు, **ధరావత్తు:** రూ.3,92,800.00 పై.లు.

క్ర.నం.: 05. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-సౌత్-1430. **పని వివరణ:** డిఇఎన్/సౌత్ పరిధి: ఆర్‌యు-జివై సెక్షన్: ఎడిఇఎన్/హెచ్‌యక్స్ సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/జిఎండిజి సెక్షన్‌లో కి.మీ.: 63.200 నుండి కి.మీ.: 65.200= 2.00కి.మీ.లు & కి.మీ.: 69.000 నుండి కి.మీ. 70.500 = 1.50కి.మీ.లు, మొత్తం పొడవు 3.50కి.మీ.లు **ప్రకటిత విలువ:** రూ.4,76,15,524.97 పై.లు, **ధరావత్తు:** రూ.3,88,100.00 పై.లు.

క్ర.నం.: 06. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-వెస్ట్-1431. **పని వివరణ:** గుంతకల్ డివిజన్: డిఇఎన్/వెస్ట్/ జిటిఎల్ పరిధిలో ల్యాండ్ ప్లాన్స్ యొక్క అప్‌డేషన్, సర్టిఫికేషన్& నిర్మాణము వెు॥నవి. **ప్రకటిత విలువ:** రూ.79,01,364.75 పై.లు, **ధరావత్తు:** రూ.1,58,000.00 పై.లు.

క.నం.: 07. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-సౌత్-1432. **పని వివరణ: ఎస్‌డబ్ల్యు-1:** ఎడిఇఎన్/ధోన్ సబ్ డివిజన్‌లో ఎస్ఎస్ఇ/పి.వే/ఎన్‌డిఎల్ (సౌత్) పరిధిలో బ్రిడ్జీలు& బ్రిడ్జి రక్షిత పనులకు ప్రతిపాదిత మరమ్మత్తులు. **ఎస్‌డబ్ల్యు-2:** రాబోవు వర్షాకాలం (2023-2024 సం॥) లో సీనియర్ డిఇఎన్/సెంట్రల్/జిటిఎల్ పరిధిలో ఆర్‌యుబిల వద్ద ప్రతిపాదిత డివాటరింగ్. **ఎస్‌డబ్ల్యు-3:** నంద్యాల-పాన్యం స్టేషన్ల మధ్య కి.మీ.264/5-6 వద్ద ఎల్‌సి నం.177, బ్రిడ్జి నం.209ఎ (ఆర్‌యుబి) వద్ద డ్రైనేజి ఏర్పాట్లుకు ప్రతిపాదిత అభివృద్ధి. **ప్రకటిత విలువ:** రూ.3,12,35,214.05 పై.లు, **ధరావత్తు:** రూ.3,06,200.00 పై.లు.

క్ర.నం.: 08. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-సెంట్రల్-1433. **పని వివరణ:** గుంతకల్-నంద్యాల సెక్షన్: రంగాపురం-ధోన్ స్టేషన్ల మధ్య కి.మీ. 302/5-6 వద్ద 152(1×12.20పిఎస్‌సి స్లాబ్) మరియు కి.మీ.329/8-9 వద్ద కి.మీ.330/4-5, 115 (నాన్-స్టాండర్డ్ పిఎస్‌సి స్లాబ్) వద్ద కి.మీ.331/5-6, 113 (నాన్-స్టాండర్డ్ పిఎస్‌సి స్లాబ్) వద్ద బ్రిడ్జి నం.లు 109 (నాన్ స్టాండర్డ్ పిఎస్‌సి స్లాబ్) కొరకు పిఎస్‌సి స్లాబ్స్‌తో స్టీల్ గిర్డర్ బ్రిడ్జీల ప్రతిపాదిత మార్పుచేర్పులు. **ప్రకటిత విలువ:** రూ.2,85,67,568.93 పై.లు, **ధరావత్తు:** రూ.2,92,800.00 పై.లు.

క్ర.నం.: 09. టెండరు నం.: ఇంజినీరింగ్-జిటిఎల్-వెస్ట్-1434. **పని వివరణ: ఎస్‌డబ్ల్యు-1:** జిడిఆర్-టిపిటివై (అప్/డౌన్): [illegible]

క్ర.నం.: 10. టెండరు నం.: [illegible]

క్ర.నం.: 11. టెండరు నం.: [illegible]

క్ర.నం.: 12. టెండరు నం.: [illegible]

1.718కి.మీ.లు (అనుబంధం ప్రకారం లొకేషన్లు), **ఎస్‌డబ్ల్యు-8-** డిఇఎన్/నార్త్ పరిధి- టిఎఫ్ఆర్-29.297కి.మీ.లు (అన్ని ఫిట్టింగులు) (అనుబంధం-ఎ ప్రకారం లొకేషన్లు), **ఎస్‌డబ్ల్యు-9:** డిఇఎన్/నార్త్ పరిధి-టిఎఫ్ఆర్-55.073కి.మీ.లు (ప్యాడ్స్ మాత్రమే) (అనుబంధం ప్రకారం లొకేషన్లు), **ఎస్‌డబ్ల్యు-10-** జిటిఎల్- డబ్ల్యుడి సెక్షన్- డిఇఎన్/ నార్త్ పరిధి (టిటిఆర్ (రేయిల్స్)-104 సెట్స్ (అనుబంధంలో జతపరచిన లొకేషన్లు), **ఎస్‌డబ్ల్యు-11-**టిటిఆర్(టిబిఆర్)-3 నం.లు (అనుబంధంలో జతపరచిన లొకేషన్లు), **ఎస్‌డబ్ల్యు-12-** బిఎవై-జిటిఎల్- (టిటిఆర్ (రేయిల్స్)- 03 సెట్స్ (అనుబంధంలో జతపరచిన లొకేషన్లు).**ప్రకటితవిలువ:** రూ.5,28,86,993.56 పై.లు, **ధరావత్తు:** రూ.4,14,400.00 పై.లు.

ముగింపు తేది& సమయం: 07.08.2023న 15:00గం.లు.

బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు **http://ireps.gov**ను లాగిన్‌చేయండి. ఏవేని సవరణ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, గుంతకల్.

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. డిఆర్ ఎం/వర్క్స్/ఎస్‌సి/120-128/2023/ఓటి తేది: 11.07.2023. PUB/0762

భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ పనుల కొరకు 04.08.2023న 14.00గం.ల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.నం.: 01. ఇ-టెండరు నం.: 120-బిఆర్ఎస్-ఎస్‌సి-23-ఓటి. **పని పేరు: ఎస్‌డబ్ల్యు-1)** 2023-24 సం॥ కాలవ్యవధిలో (అనుబంధం-ఎ వద్ద జతపరచిన బ్రిడ్జీల జాబితా) ఎడిఇఎన్/బిఆర్ఎస్/ఎస్‌సి పరిధి క్రింద బ్రిడ్జీల కన్వెన్షనల్ పూర్తి పేయింటింగ్. **ఎస్‌డబ్ల్యు-2)** 2023-24 సం॥ కాలవ్యవధిలో (అనుబంధం-బి వద్ద జతపరచిన బ్రిడ్జీల జాబితా) ఎడిఇఎన్/బిఆర్ఎస్/ఎస్‌సి పరిధి క్రింద బ్రిడ్జీల కన్వెన్షనల్ ఫ్లోర్ సిస్టమ్ పేయింటింగ్. **ఎస్‌డబ్ల్యు-3)** 2023-24 సం॥ కాలవ్యవధిలో (అనుబంధం-సి వద్ద జతపరచిన బ్రిడ్జీల [illegible]

క్ర.నం.: 02. ఇ-టెండరు నం.: 121-బిఆర్ఎస్-ఎస్‌సి-23-ఓటి. [illegible]

క్ర.నం.: 03. ఇ-టెండరు నం.: 122-సిఆర్ఎస్-ఎస్‌సి-23-ఓటి. [illegible]

క్ర.నం.: 04. ఇ-టెండరు నం.: 123-ఎన్ఎస్-ఎస్‌సి-23-ఓటి. [illegible]

క్ర.నం.: 05. ఇ-టెండరు నం.: 124-ఎన్ఎస్-ఎస్‌సి-23-ఓటి. [illegible]

క్ర.నం.: 06. ఇ-టెండరు నం.: 125-ఎన్ఎస్-ఎస్‌సి-23-ఓటి. [illegible]

క్ర.నం.: 07. ఇ-టెండరు నం.: 126-ఎన్ఎస్-ఎస్‌సి-23-ఓటి. [illegible]

క్ర.నం.: 08. ఇ-టెండరు నం.: 127-ఎన్ఎస్-ఎస్‌సి-23-ఓటి. [illegible]

క్ర.నం.: 09. ఇ-టెండరు నం.: 128-డబ్ల్యు-ఎస్‌సి-23-ఓటి. [illegible]

[illegible]

సీనియర్ డివిజనల్ ఇంజినీర్/కో-ఆర్డి/సికింద్రాబాద్.

టెండరు ప్రకటన నం. బి/ ఇ.29-టిఆర్‌డి-టిఎన్‌డిఆర్-07-23-24, తేది: 11.07.2023. PUB/0764

క్రింది సంతకందారుచేత దిగువ పనుల కొరకు ఐఆర్ఇపిఎస్‌లో టెండర్లు కోరబడుచున్నవి.

క్ర.నం.: 01. టెండరు నం.: బి/ ఇ.29-టిఆర్‌డి-టిఎన్‌డిఆర్-07-23-24. **పని పేరు: 1.** బిజడ్ఎ డివిజన్- అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి (4 స్టేషన్లు) వద్ద సిఓపి షెల్టర్స్ ఏర్పాటుచేయుటతో సంబంధించిన ఓహెచ్ఇ కు అదనపు& మార్పుచేర్పులుచేయుట. **2.** బిజడ్ఎ డివిజన్: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పరిధిలో ఇఇ, సిఎల్‌యక్స్, బిపిపి మరియు టిఇఎల్ (4 స్టేషన్ల) వద్ద "ప్లాట్ ఫారాలకు అభివృద్ధిచేయుట"తో సంబంధించి ఓహెచ్ఇ నకు అదనపు & మార్పుచేర్పులుచేయుట. **3.** విజయవాడ డివిజన్: **ఎస్‌డబ్ల్యు-1:** ఎబిఎస్ స్కీమ్‌ల క్రింద బాపట్ల రైల్వే స్టేషన్ల లో జెంట్స్, లేడీస్, దివ్యాంగులు కొరకు (13.0×14.5= 188.50చ.మీ.) విడి విడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ మరియు వేయిటింగ్ హాలు (10×10= 100చ.మీ.)ను ఏర్పాటుచేయుట. **ఎస్‌డబ్ల్యు-2:** ఎబిఎస్ స్కీమ్ క్రింద చీరాల, తెనాలి మరియు ఏలూరు రైల్వే స్టేషన్ల లో జెంట్స్, లేడీస్, దివ్యాంగులు కొరకు (13.0×14.5= 188.50చ.మీ.) విడి విడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ మరియు వేయిటింగ్ హాలు (20×10= 200చ.మీ.)ను ఏర్పాటుచేయుట. **సుమారు విలువ:** రూ.1,29,49,556/- **బిడ్ సెక్యూరిటీ (ఇఎండి):** రూ.2,14,800/- **పూర్తిచేయు కాలవ్యవధి:** 12 నెలలు.

క్ర.సం.1- టెండరు ఫారం ధ (రూ): నిల్, **ముగింపు తేది& సమయం:** 03.08.2023న 15.00గం.లు.

A1072 **సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, టిఆర్‌డి, విజయవాడ.**

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

పెనమలూరులో ఉద్రిక్తత

- వలంటీర్లు, జనసేన పోటాపోటీ నిరసనలు

ప్రజాశక్తి-పెనమలూరు (కృష్ణా)

ఇటీవల వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కృష్ణా జిల్లా పెనమలూరు కూడలిలో వైసిపి నేతలు, వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న జనసేన పార్టీ కార్యకర్తలు వైసిపి ర్యాలీ వెనకే వెళ్తూ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఏదైతే దిగువ సంతకందారుడు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ గా ఉన్న తేది 17 మార్చి, 2023న గౌరవనీయమైన ఎన్‌సిఎల్‌టి-ముంబై వైడ్ ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన పథకం యొక్క సమ్మేళన ధర్మం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద, డిమాండ్ నోటీసు జారీ చేస్తూ సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) దిగువన సూచిస్తూ, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం, సంబంధిత నోటీసు/ల తేది నుండి 60రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగింది. దిగువ సంతకందారుడు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) గల సంబంధిత చివరి చిరునామాకు నోటీసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుడి వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి, మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుడి నుండి కార్యాలయం పనివేళలో కాపీలను పొందవచ్చు.

పైదానిని అనుసరించి, ఇందుమూలంగా ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది, సంబంధిత పేర్లు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు /లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్ (సి)లో పేర్కొన్న సంబంధిత తేదిల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంను మరియు ఇతర డాక్యుమెంట్‌లు/రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైన సంబంధిత రుణగ్రహీత(ల)చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత రుణగ్రహీత(లు) హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తు(లు) దిగువన ఇవ్వడమైనది. రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు)ను గమనించవలసింది ఏమనగా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానం మేరకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చు.

క్ర.సం.	రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ
(a)	(b)	(C)	(d)	(e)
1	శ్రీ. పెద్దింటి జగనాథరావు (రుణగ్రహీత) శ్రీమతి. పెద్దింటి భార్గవి (సహ రుణగ్రహీత) మరియు శ్రీ.రామకోటయ్య కంచర్ల (హామీదారులు)	రూ. 11,37,729/- (పదకొండు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)	20-JUN-2023	తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి, జిహెచ్ఎమ్‌సి క్రింద పరిధి, కుతుబుల్లాపూర్ మండలం, కుతుబుల్లాపూర్ గ్రామం, చింతల్ వద్ద పద్మానగర్ కాలనీ-3 వద్ద ఉన్న బ్లాక్ నం.058 క్రింద కవర్‌చేయబడిన ఎస్.వై.నం.230 మరియు 231 లో ప్లాట్ నం.7,8,9 మరియు 10/1 మొత్తం "సాయి రెసిడెన్సీ" గా పేర్కొనబడే కాంప్లెక్స్ భవనం లోని 1వ అంతస్తు లో ఆ ఫ్లాట్ బేరింగ్ నం. ఎఫ్-1, డో.నం.05-358.360/ఎఫ్-01 (పిటిఐఎన్ నం.1151300985) తో ప్లింత్ ఏరియా 521.0 చ.అ.లు. లేదా 48.40 చ.మీ.లు. (కామన్ ఏరియాతో సహా), తో స్థలం యొక్క అవిభక్త వాటా కొలిచే 20.0 చ.గ.లు. (స్థలం మొత్తం 851.0 చ.గ.లు.) మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.ఎఫ్-2, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, చార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు రుణగ్రహీతలు తిరిగిచెల్లించలేక విఫలం చెందినట్లయితే, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు)/స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(ల) ఖర్చులు మరియు పర్యవసనాలకు మొత్తం బాధ్యత వహించగలరు.

రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(ల) హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల)/స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేదించడమైనది. ఎవరైన వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించేనట్లయితే అదే అలాచేయుటకు ప్రేరేపించన్లయితే వారికి చట్టం క్రింద చట్టబద్ధంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతుంది.

తేది: 12.07.2023
ప్రదేశం: హైదరాబాద్
నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోవర్ పారెల్ (వెస్ట్), ముంబై-400020
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్. తరపున
సం/- అధీకృత అధికారి

'ఖుషీ' రెండో సింగిల్ విడుదల

విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న 'ఖుషి' చిత్రం నుండి తాజాగా రెండో పాటను విడుదల చేశారు. 'ఆరాధ్య' అని సాగే ఈ పాటను శివ నిర్వాణ తెలుగులో రాయగా.. తమిళంలో మదన్ కార్కీ సాహిత్యమందించారు. తెలుగు, తమిళంలో సిద్ శ్రీరామ్, చిన్మయి పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం స్వరపరిచారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం సెప్టెంబర్ 1న తెలుగు,తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతోన్నారు.

మణిపూర్ హింసపై ఇయు పార్లమెంటులో చర్చ

న్యూఢిల్లీ : ఫ్రాన్స్ బాస్టిల్లే డే వేడుకల్లో పాల్గొనేందుకు ఈ నెల 14న పారిస్‌కు వెళనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అనూహ్య రీతిలో ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. మణిపూర్‌లో చోటుచేసుకున్న హింసాకాండపై స్ట్రాస్‌బర్గ్‌లో ఉన్న యూరోపియన్ పార్లమెంటులో బుధవారం నాడు అత్యవసర ప్రాతిపదికన చర్చ చేపట్టారు. చర్చల అనంతరం తీర్మానంపై ఈ నెల 13న ఓటింగ్ నిర్వహించనున్నారు. మానవ హక్కుల ఉల్లంఘన, ప్రజాస్వామ్యం, చట్టాల అమలు తీరుపై చర్చించినట్లు తెలుస్తోంది. అయితే మణిపూర్ అంశం పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని భారత విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వత్రా చెప్పారు. ఈ విషయాన్ని యూరోపియన్ యూనియన్ ఎంపీలకు కూడా తెలియజేసినట్లు తెలిపారు. మణిపూర్ అంశాన్ని ఇయు పార్లమెంటులో లేవనెత్తిన ఎంపీల బృందంలో వామపక్షాలతో యూరోపియన్ సోషలిస్టులు, గ్రీన్స్, ప్రాంతీయ పార్టీలు, కన్జర్వేటివ్స్, మధ్యేవాద మితవాద రాజకీయ, క్రిష్టియన్ గ్రూపులు కూడా ఉండటం విశేషం.

ఢిల్లీ అల్లర్ల కేసులో తాహిర్ హుస్సేన్‌కు బెయిల్

న్యూఢిల్లీ : మూడేండ్ల క్రితం దేశరాజధాని ఢిల్లీలో చోటు చేసుకున్న అల్లర్లతో సంబంధం ఉన్న ఆప్ కౌన్సిలర్ తాహిర్ హుస్సేన్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఐదు కేసులలో కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. అయితే, ఆయనకు బెయిల్ లభించినప్పటికీ ఇదే ఢిల్లీ అల్లర్లకు సంబంధించిన ఇతర కేసులలో తాహిర్ హుస్సేన్ జైలులోనే ఉండనున్నారు. 2020, ఫిబ్రవరి 23 నుంచి 26 మధ్య ఈశాన్య ఢిల్లీలో మత హింస చెలరేగిన విషయం విదితమే. ఆ సమయంలో కేంద్రం తీసుకొచ్చిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) విషయంలో.. సదరు చట్టానికి మద్దతిస్తున్న వారు, దానిని వ్యతిరేకిస్తున్నవారి మధ్య చోటు చేసుకున్న గొడవే ఈ మత ఘర్షణలకు దారి తీసింది.

బిజెపి చేతిలో ఇడి కీలుబొమ్మ

- సుర్జేవాలా

న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బీజేపీ చేతిలో కీలుబొమ్మ అని, ఆ సంస్థ తన విశ్వసనీయతను కోల్పోయిందని కాంగ్రెస్ ఎంపీ రణదీప్ సింగ్ సుర్జేవాలా విమర్శించారు. ఈడీ అధిపతి పదవీకాలం పొడిగింపు చట్టవిరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈడీ అధిపతి సంజయ్ కుమార్ మిశ్రా పదవీకాలాన్ని 2021 నవంబర్‌లోనూ, తిరిగి 2022 నవంబర్‌లోనూ పొడిగించడం చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. అయితే నూతన అధిపతి నియామకంపై కేంద్రం చేసిన అభ్యర్థన మేరకు మిశ్రా ఈ నెల 21 వరకూ పదవిలో కొనసాగేందుకు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో 2021 తర్వాత మిశ్రా తీసుకున్న నిర్ణయాలన్నీ చట్టవిరుద్ధమేనని సుర్జేవాలా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. వ్యక్తులు ముఖ్యం కానప్పుడు మిశ్రా పదవీకాలాన్ని ఎందుకు పొడిగించారని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ ప్రశ్నించారు.

రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన బిజెపి..

ఢిల్లీ : రాజ్యసభలో ఖాళీ అయిన మూడు స్థానాలకు గాను బిజెపి అభ్యర్థులను ప్రకటించింది. పశ్చిమ బెంగాల్ నుంచి అనంత మహారాజ్, గుజరాత్ నుంచి బాబూభాయ్ జేసంగ్ భాయ్ దేశాయ్, కేశ్రీదేవ్ సిన్హ్ జాలాకు అవకాశం కల్పించింది. ఈనెల 24న 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్ లో 6 స్థానాలు, గుజరాత్ లో 3, గోవాలో 1 స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఇప్పటికే గుజరాత్ నుంచి బిజెపి తరపున నామినేషన్ వేశారు.

ద్రవ్యోల్బణ సెగలు

కూరగాయల ధరల పెరుగుదలతో పైపైకి

జూన్‌లో 4.81 శాతానికి సిపిఐ

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో / న్యూఢిల్లీ బ్యూరో : దేశంలో ద్రవ్యోల్బణానికి టమాట, ఇతర కూరగాయల ధరలు ఆజ్యం పోశాయి. ప్రస్తుత ఏడాది జూన్‌లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 4.81 శాతానికి ఎగిసిందని కేంద్ర గణంకాల శాఖ బుధవారం వెల్లడించింది. ఇంతక్రితం మేలో 4.31 శాతంగా నమోదయ్యింది. ఇదే నెలలో అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం 2.96 శాతంగా ఉండగా.. గడిచిన నెలలో ఏకంగా 4.49 శాతానికి పెరిగింది. గడిచిన నెలలో గ్రామీణ ద్రవ్యోల్బణం 4.72 శాతంగా, పట్టణ ద్రవ్యోల్బణం 4.96 శాతంగా నమోదయ్యింది. మే నెలలో కూరగాయల ధరలు మైనస్ 8.1 శాతంగా ఉండగా.. జూన్‌లో ఏకంగా 0.93 శాతానికి పెరిగాయి. అహారోత్పత్తులు - పానియాలు, ఇంధన ద్రవ్యోల్బణం వరుసగా 4.63 శాతం, 3.92 శాతంగా నమోదయ్యింది. తృణధాన్యాల ద్రవ్యోల్బణం 12.65 శాతం నుంచి 12.71 శాతానికి చేరింది. ప్రధానంగా కూరగాయాల ధరల వల్లే వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ పెరిగిందని ఇక్రా చీఫ్ ఎకనామిస్ట్ అదితి నయర్ పేర్కొన్నారు. రాబోయే మధ్యస్థ కాలానికి కూరగాయలు, అహారోత్పత్తుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించాలన్నారు. గత కొన్ని వారాలుగా దేశంలో టమాట, పచ్చి మిర్చి ధరలు రూ.100 నుంచి రూ.200 మధ్య పలుకుతున్నాయి. తగ్గిన ఆదాయాలతో పెరిగిన ధరలతో కొనలేని పరిస్థితితో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వరుసగా ధరలు పెరిగితే ఆర్‌బిఐ మళ్లీ వడ్డీ రేట్లు పెంచే ప్రమాదం ఉంది.

టమాటో సేకరణకు కేంద్రం నిర్ణయం

దేశవ్యాప్తంగా టమాటో ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకుతున్నాయి. పలుచోట్ల కిలో టమాటో రూ.200కు చేరింది. దీంతో వీటి ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన వినియోగ కేంద్రాల్లో పంపిణీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌తో సహా మూడు రాష్ట్రాల నుంచి టమాటోను సేకరించాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి టమాటోను సేకరించాలని కేంద్ర సహకార సంస్థలైన నేషనల్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ (ఎన్ఎఎఫ్ఇడి), నేషనల్ కో-ఆపరేటివ్ కన్జ్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్‌సిసిఎఫ్)ను వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదేశించింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతాల్లోని ప్రజలకు జులై 14 నుంచి రాయితీ ధరకు టమాటోలను పంపిణీ చేస్తామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ వెల్లడించింది.

దేశంలో అనేకచోట్ల కిలో టమాటో ధర రూ.200కు చేరింది. పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో పంట దిగుబడి, సరుకు రవాణాలో అంతరాయం కారణంగా టమాటో ధర రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ఈ నేపథ్యంలో గత నెలరోజులుగా టమాటో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి రిటైల్ కేంద్రాల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

మదనపల్లిలో కిలో టమాటా రూ.140

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టమాటా ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లె మార్కెట్‌లో మొదటి రకం పది కేజీల టమాటా గరిష్ఠంగా రూ.1440 పలికింది. కనిష్టంగా రూ.1380 నుంచి 1300 పలికింది. రెండవ రకం గరిష్టంగా రూ.1280 పలకగా కనిష్టంగా రూ.1220, రూ.1060 పలికింది. దీంతో కిలో రూ.140కు చేరుకుంది. పెరిగిన ధరతో టమాటాను మధ్యతరగతి కుటుంబాలు కొనలేక అవస్థలు పడుతున్నాయి.

'రఫేల్' విచారణలో సహకరించండి

- భారత్‌ను కోరిన ఫ్రాన్స్ న్యాయస్థానం

న్యూఢిల్లీ : 2016లో జరిగిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంపై జరుపుతున్న విచారణకు సహకరించాల్సిందిగా ఫ్రాన్స్ న్యాయస్థానం భారత ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు అధికారికంగా అభ్యర్థన పంపిందని ఫ్రాన్స్‌కు చెందిన మీడియాపార్ట్ అనే వెబ్‌సైట్ తెలిపింది. ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకూ ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా 26 రఫేల్ ఎం నౌకాదళ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందంపై ఆయన సంతకాలు చేసే అవకాశం ఉంది. దీని విలువ రూ.90 వేల కోట్లు. అయితే మోడీ పర్యటనకు కొద్ది రోజుల ముందు ఫ్రాన్స్ న్యాయస్థానానికి చెందిన మెజిస్ట్రేట్లు భారత ప్రభుత్వానికి అభ్యర్థన పంపడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2016 సెప్టెంబర్‌లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం ఫ్రాన్స్‌కు చెందిన డస్సాల్ట్ ఏవియేషన్ నుండి 39 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి రూ.59 వేల కోట్ల విలువైన ఒప్పందంపై సంతకాలు చేసింది. అయితే ఈ ఒప్పందంలో అవినీతి, పక్షపాతం చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. కాగా ఈ కేసుకు సంబంధించిన పత్రాలను అధ్యయనం చేసేందుకు ఫ్రాన్స్ న్యాయమూర్తులు ఆసక్తి చూపుతున్నారని వెబ్‌సైట్ తెలిపింది. ఈ ఒప్పందం కోసం డస్సాల్ట్ సంస్థ భారత్‌లోని ఓ మధ్యవర్తికి రహస్యంగా అనేక మిలియన్ యూరోలు ముట్టజెప్పిందని ఆ వెబ్‌సైట్ గతంలో తెలిపింది. దాని కథనం ప్రకారం రఫేల్ యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసే డస్సాల్ట్ ఏవియేషన్ కంపెనీ 2007-2012 మధ్యకాలంలో భారత్‌లోని మధ్యవర్తి సుషేన్ గుప్తాకు 7.5 మిలియన్ యూరోలు అందించింది. ఈ లావాదేవీలకు సంబంధించి భారత్‌లోని విచారణ సంస్థలు తగిన ఆధారాలు సేకరించాయి. అయితే ఈ ఆరోపణలను డస్సాల్ట్ సంస్థ, భారత ప్రభుత్వం ఖండించాయి. న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరపాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు కూడా తోసిపుచ్చింది. ప్రభుత్వ నిర్ణయం వెనుక అనుమానాలు ఉన్నాయనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

ముస్లింలపై విషం చిమ్మిన కాషాయ మూకలు

న్యూఢిల్లీ : మైనారిటీ ముస్లింలపై హిందూ మతోన్మాద శక్తులు మరోసారి విషం చిమ్మాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలోని తల్కతొరా స్టేడియం ఇందుకు వేదికైంది. విహెచ్‌పీ నేత తొగాడియా సహా పలువురు నాయకులు ఆ స్టేడియంలో రెచ్చగొడుతూ ఉపన్యాసాలు చేశారు. 'మనం పారిపోకూడదు లేదా చనిపోకూడదు. మన కాలును వారి ఛాతిపై పెట్టి గుణపాఠం చెప్పాలి' అని వీహెచ్‌పీ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంపై తొగాడియా విశ్వాసం ప్రకటించారు. రామమందిర నిర్మాణం జరుగుతోందని, ఉమ్మడి పౌరస్మృతి బిల్లు ఒక రూపం సంతరించుకుంటోందని, లోక్‌సభ ఎన్నికలకు ముందే జనాభా నియంత్రణ బిల్లు కూడా సిద్ధమవుతుందని ఆయన తెలిపారు.

ఈ నెల 9న స్టేడియంలో అంతరక్షత్రియ హిందూ పరిషత్ ఏర్పాటుచేసిన విరాట్ హిందూ సమ్మేళన్‌లో కరడుకట్టిన హిందూత్వ వాదులు ప్రసంగిస్తూ ముస్లింలు జిహాద్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. హిందువులు పోరాడితే జిహాదీ పరాజయం పాలవుతుందని చెప్పారు. అయితే మానవత్వం, క్షమాగుణం హిందువుల బలహీనతలని తెలిపారు. ఎవరైనా మన చెంప మీద కొడితే కొట్టిన చేతులు నరకాలని సమీక్షా సింగ్ పిలుపునిచ్చారు. ముస్లింలను పరోక్షంగా ప్రస్తావిస్తూ భారత లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను పునర్నిర్మించాలన్నది వారి దురుద్దేశపూరిత లక్ష్యమని చెప్పారు. అయితే అఖండ హిందూ భారత్ ఏర్పాటు మన లక్ష్యమని హిందువులను ఉద్దేశించి అన్నారు.

ఇజ్రాయిల్ న్యాయవ్యవస్థపై దాడికి యత్నాలు

- నెతన్యాహు ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ప్రజల ఆందోళనలు

అశ్విక దళాలను ఎదిరించి ముందుకు సాగుతున్న నిరసనకారులు

జెరూసలేం : న్యాయ వ్యవస్థపై ప్రభుత్వ దాడి ప్రయత్నాలను నిరసిస్తూ ఇజ్రాయిల్ వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు మంగళవారం ప్రదర్శనలు నిర్వహించారు. బిల్లు ఆమోదానికి ప్రభుత్వం తాజాగా ప్రణాళిక ప్రకటించిన నేపథ్యంలో నిరసనలు మళ్లీ ఊపందుకున్నాయి. పెద్ద ఎత్తున చోటు చేసుకున్నాయి. జెరూసలేం, హైఫా, టెల్ అవీవ్ నగరాలకు దారితీసే హైవేలను, ప్రధాన నగరాల్లోని జంక్షన్లను ఆందోళనకారులు దిగ్బంధించారు. సుప్రీం కోర్టు పర్యవేక్షక అధికారాలను పరిమితం చేసేందుకు తీసుకువచ్చిన బిల్లుకు నెతన్యాహు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఆందోళనలు తలెత్తాయి. అయితే విస్తృతంగా నిరసనలు తలెత్తినా న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకు రావాలనే ప్రభుత్వం పట్టుదలగా వుంది. ఈ మార్పులు దేశాన్ని నిరంకుశ పాలన వైపునకు నెడుతున్నాయని వారు విమర్శిస్తున్నారు. జెరూసలేంకు దారి తీసే ప్రధాన రహదారిని దిగ్బంధించిన ఆందోళనకారులపై పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించారు. గుర్రాలతో దాడి చేశారు. అయినా ఖాతరు చేయకుండా నిరసనకారులు ముందుకు సాగారు. ఈ సందర్భంగా పలువురిని అధికారులు అరెస్టు చేశారు. హైఫాలో ప్రధాన రహదారిని కూడా ప్రదర్శకులు దిగ్బంధించారు. దీంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది.. పరిస్థితులు తీవ్రంగా మారితే సమ్మె తప్పదని నేషనల్ లేబర్ యూనియన్ హిస్టాడ్రట్ అధినేత ఆర్నన్ బార్ డేవిడ్ హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకురావాలనుకుంటున్న ప్రణాళికను అమలు చేస్తే అత్యంత మితవాద ప్రభుత్వం చేతుల్లోనే అధికారాలు ఎక్కువగా కేంద్రీకృతమవుతాయని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. అనేక అవినీతి ఆరోపణలపై నెతన్యాహు విచారణను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏకంగా న్యాయ వ్యవస్థపైనే ప్రభుత్వం దాడికి దిగిందని నిరసనకారులు విమర్శిస్తున్నారు.

ఉక్రెయిన్‌కు సభ్యత్వంపై ఎటూ తేల్చని నాటో

- జిలెన్‌స్కీ చిటపటలు
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపైనే ప్రధానంగా చర్చ

లిథుయేనియాలో నాటో సదస్సు ప్రారంభం సందర్భంగా సభ్య దేశాధినేతల గ్రూపు ఫొటో

విల్నియస్ : లిథుయేనియా రాజధానిలో మంగళవారం ప్రారంభమైన నాటో సదస్సులో రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపైనే ప్రధానంగా చర్చ సాగింది. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ మిలటరీ చర్యలకు ఆజ్యం పోయడంపైనే పశ్చిమ దేశాలు దృష్టి సారించాయి. నాటోలో ఉక్రెయిన్ సభ్యత్వానికి నిర్దిష్టమైన గడువును విధించడంలో మంగళవారం నాటో నేతలు విఫలమయ్యారు. కానీ ఉక్రెయిన్‌కు ఆర్థిక, సైనిక మద్దతును కొనసాగించడంపై చర్చలు జరుగుతున్నాయి. అలాగే నాటోతో ఉక్రెయిన్ సంబంధాలు, యుద్ధం ముగిసిన తర్వాత ఇచ్చే భద్రతాపరమైన హామీలు తదితరాలపై కూడా నేతలు చర్చిస్తున్నారు.

నాటో ప్రధాన కార్యదర్శి జేన్స్ స్టోలెన్‌బర్గ్ ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, నాటోకు ఉక్రెయిన్‌ను మరింత దగ్గరగా తీసుకురావడానికి మూడు అంశాల ప్యాకేజీపై మిత్రపక్షాలు అంగీకారానికి వచ్చాయని చెప్పారు. అయితే, 'మిత్రపక్షాలు అంగీకరించి, షరతులన్నీ నెరవేరిననపుడు" నాటోలో చేరాల్సిందిగా ఉక్రెయిన్‌కు ఆహ్వానం అందచేస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

ఇదిలావుండగా, "నాటోలోకి ఆహ్వానించడానికి లేదా ఉక్రెయిన్ సభ్యత్వానికి దేనికీ కాలపరిమితి నిర్ధారించకపోవడం అనూహ్యమైనది, అసంబద్ధమైనది" అని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జిలెన్‌స్కీ ట్వీట్ చేశారు. అదే సమయంలో ఉక్రెయిన్‌ను ఆహ్వానించడానికి కూడా షరతులు అనే ఒక పదాన్ని అస్పష్టంగా చేర్చారని ఆయన విమర్శించారు. నాటో-ఉక్రెయిన్ కౌన్సిల్ ప్రారంభ సమావేశానికి జెలెన్‌స్కీ బుధవారం హాజరయ్యారు.

నాటోకి ఉక్రెయిన్‌ను మరింత దగ్గరగా ఎలా తీసుకురావాలనే విషయమై నాటో సభ్య దేశాలు చీలిపోయాయి. ఉక్రెయిన్ ఎప్పుడు చేరుతుందో స్పష్టమైన హామీ ఇవ్వాలని కొన్ని తూర్పు ఐరోపా దేశాలు కోరుతుండగా, అమెరికా, జర్మనీ మాత్రం వివరణ ఇవ్వడానికి విముఖత చూపుతున్నాయి.

ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత నుండి అత్యంత సమగ్ర రీతిలో రక్షణ ప్రణాళికలను నాటో నేతలు ఆమోదించారని స్టోల్టెన్‌బర్గ్ తెలిపారు. కొత్త రక్షణ కార్యాచరణ ప్రణాళికను ఈ సదస్సులో ఆమోదించారు.కొత్త ప్రణాళికల కోసం ఏటా రక్షణ రంగంలో తమ స్థూల జాతీయోత్పత్తిలో కనీసం 2శాతాన్ని పెట్టుబడిగా పెట్టేందుకు నాటో మిత్రపక్షాలు ఆమోదం తెలిపాయి. సైనికీకరణపై ఇలా ప్రత్యేకంగా దృష్టి పెట్టడం వల్ల సభ్య దేశాల మధ్య ఆయుధ పోటీ పెరుగుతుందని విమర్శకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది సామాజిక, ఆర్థికాభివృద్ధి రంగాల నుండి వనరులను మళ్లించడానికి దారి తీసి, ప్రజల జీవిత నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొంటున్నారు.

ఎవరి చేతిలో చూసినా తుపాకీలే !

మణిపూర్‌లో యధేచ్ఛగా లైసెన్సులు జారీ

ఇంఫాల్ : హింసాకాండతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఇప్పుడు ఎవరి చేతిలో చూసినా ఆయుధాలే కన్పిస్తాయి. 2016 డిసెంబర్‌లో ఆ రాష్ట్రంలో 26,836 మందికి తుపాకీ లైసెన్స్ ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 35,117కు చేరింది. సమాచార హక్కు చట్టం కింద అడిగిన ఓ ప్రశ్నకు అధికారులు ఇచ్చిన సమాధానం వింటే విస్మయం కలగకమానదు. గత ఏడు సంవత్సరాలలో ఈశాన్య రాష్ట్రాలన్నింటిలో మణిపూర్‌లోనే అత్యధికంగా తుపాకీ లైసెన్సులు జారీ అయ్యాయి. జూన్ నాటికి రాష్ట్రంలో జారీ అయిన తుపాకీ లైసెన్సులు అక్షరాలా 37.7 లక్షలు. మణిపూర్‌లో 2017 మార్చిలో బీరేన్ సింగ్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుండి సుమారు ఎనిమిది వేల లైసెన్సులు మంజూరు చేశారు.

ప్రభుత్వానికి తెలియకుండా జిల్లా కలెక్టర్లు తుపాకీ లైసెన్సులు ఇవ్వలేరని మాజీ పోలీస్ కమిషనర్ రాజ్‌కుమార్ నిమై చెప్పారు. ప్రభుత్వం నుండి ఒత్తిడి కారణంగానే అధిక సంఖ్యలో లైసెన్సులు జారీ అవుతున్నాయని ఆయన తెలిపారు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ హోం శాఖను కూడా నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు ఆయన అధీనంలోనే ఉంటారు. అయితే అన్ని ఆయుధాలకూ లైసెన్సులు ఉండవని, అవి చైనా, మయన్మార్ నుండి సరఫరా అయి ఉండవచ్చునని అస్సాం మాజీ డీజీపీ జీఎం శ్రీవాత్సవ అన్నారు.

మణిపూర్‌లో హింస చెలరేగగానే అనేక ప్రాంతాలలో ప్రభుత్వం డ్రాప్‌బాక్సులు ఏర్పాటు చేసింది. లైసెన్సు లేని ఆయుధాలు, పేలుడు పదార్థాలను వాటిలో వేయాలని ప్రజలను కోరింది. అయితే ఈ పెట్టెలు చాలా చోట్ల అపహరణకు గురయ్యాయి. దొంగిలించిన ఆయుధాలను అప్పగించేందుకు ఓ మంత్రి స్వయంగా తన నివాసం ఎదుట ఓ పెట్టెను ఏర్పాటు చేయడం గమనార్హం. పోలీసుల అంచనా ప్రకారం మేలో అల్లరిమూకలు 3500 ఆయుధాలు, ఐదు లక్షల రౌండ్ల పేలుడు పదార్థాలను దొంగిలించారు. జూన్‌లో మరో 1,800 ఆయుధాలు చోరీకి గురయ్యాయి. రాష్ట్రంలో హింస ప్రారంభమైనప్పటి నుండి తుపాకీ లైసెన్సుల కోసం దరఖాస్తులు పెరిగాయి. మామూలుగా నెలకు 50 కంటే తక్కువే దరఖాస్తులు వచ్చేవని, ఇప్పుడు కనీసం 300 దరఖాస్తులు వస్తున్నాయని అధికారులు తెలిపారు. పోలీస్ స్టేషన్ల నుండి ఆయుధాలు పెద్ద ఎత్తున అపహరణకు గురవడాన్ని సుప్రీంకోర్టు కూడా ప్రశ్నించింది.

యమునా నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరద ముంచెత్తిన ఢిల్లీలోని లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను రక్షిత శిబిరాలకు తరలిస్తున్న సహాయక సిబ్బంది

యమున ఉగ్రరూపం

- 50 ఏళ్ల రికార్డు స్థాయిలో వరద
- కేంద్ర సహయం కోసం కేజ్రీవాల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు యమునా నది ఉగ్రరూపం దాల్చింది. ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండడంతో రాజధాని ఢిల్లీలోని బోట్‌క్లబ్, మోనస్టరీ మార్కెట్, యమునా బజార్, గీతాఘాట్, గర్హిమండు, మజ్నుకా తిల్లా నుంచి వజీరాబాద్‌కు వరకూ ఉన్న తదితర ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ప్రధానకార్యాలయంతో సహా అనేక ప్రభుత్వ కార్యాలయాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో ఉద్యోగులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద పరిస్థితిని సమీక్షించేందు

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అప్రమత్తతో ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయాలని కోరారు. అలాగే, పై నుంచి వరద పెరగకుండా చూడడంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీకి ఎగువన ఉన్న హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి విడుదలయ్యే నీటి పరిమాణంపై ఢిల్లీలోని యమునా నీటి మట్టం ఆధారపడి ఉంటుందని కేజ్రీవాల్ గుర్తు చేశారు. వీలైతే హత్నికుండ్ బ్యారేజీ నుంచి పరిమిత వేగంతో నీటిని విడుదల చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాసిన లేఖలో కేజ్రీవాల్ అభ్యర్థించారు. ఢిల్లీలో కొన్ని వారాల్లో జి-20 శిఖరాగ్ర సమావేశం జరగనున్న విషయాన్ని లేఖలో ప్రస్తావించారు.

నదికి సమీపంలో నివసించే సుమారు 41 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఢిల్లీలో యమునా నీటి మట్టం బుధవారం 207.71 మీటర్లకు చేరుకుంది. 1978లో దాని ఆల్‌టైమ్ రికార్డు (207.49 మీటర్లు)ను అది బ్రేక్ చేసింది. సోమవారం సాయంత్రానికే ప్రమాదకర స్థాయి 205.33 మీటర్లను అధిగమించిన యమునా అప్పటి నుంచి పెరుగుతూ వస్తోంది.

యమునా వరదల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వరద ప్రభావ ప్రాంతాల్లో ఢిల్లీ పోలీసులు సెక్షన్ 144 కింద నిషేధాజ్ఞలు విధించారు. నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండటాన్ని, కలిసి తిరగకుండానూ నిరోధించారు. ప్రజలు విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలని ప్రభుత్వం కోరింది.

భూమిలేని నిరుపేదలకు 54,129 ఎకరాలు

(మొదటి పేజీ తరువాయి)

14,233 మందికి గతంలో భూములు, వారు కట్టాల్సిన రుణాల మాఫీతోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రద్దు చేయడంతో రూ.2 వేల కోట్ల విలువైన భూములపై వారికి పూర్తిహక్కులు కలుగుతాయని పేర్కొన్నారు. వీరందరికీ ఆగస్టు మొదటి వారంలో హక్కు పత్రాలను ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు.

- పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు సహాయ పునరావాస పనుల కోసం ప్రత్యేక ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ఏర్పాటు. ఆరుగురు అధికారులు, 73 పోస్టులతో ఇప్పటికే ఉన్న ప్రభుత్వ శాఖల సిబ్బందితో ప్రత్యేక విభాగం ఏర్పాటు. వీటికి అదనంగా మరో ఆరు ఔట్‌సోర్సింగ్ పోస్టులు భర్తీ.
- విశాఖ భూముల అక్రమాలకు సంబంధించి ముగ్గురు సభ్యుల సిట్ తొలి నివేదికకు మంత్రివర్గం ఆమోదం. మొత్తం 69 సిఫార్సులకు ఆమోదం. మరో 18 సిఫార్సులపై మరింత శోధన అవసరమని నివేదిక.
- సిఆర్‌డిఎ పరిధిలో ఈనెల 24న పేదలందరికీ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం. 50,793 మందికి పట్టాలివ్వగా అందులో 47,017 ఇళ్లు మంజూరయ్యాయి. లే అవుట్లలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి రూ.384.52 కోట్లు కేటాయింపు.
- అర్చకులకు పదవీ విరమణ లేకుండా చేసిన చట్టసవరణకు ఆమోదం. ప్రభుత్వ ఉద్యోగులలాగానే దేవాదాయశాఖ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ వయస్సు 60 నుంచి 62కు పెంపు.
- కొత్తగా ఏర్పాటు చేసిన 13 జిల్లాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులు మంజూరు. తాడేపల్లి రెవెన్యూ డివిజన్‌లో 19 పోస్టుల మంజూరు. కొత్తగా ఏర్పాటు చేసిన ఒంగోలు, అనంతపురం, నంద్యాల, చిత్తూరు, విజయనగరం, మచిలీపట్నం సౌత్ మండలాల్లో 70 పోస్టుల మంజూరుకు ఆమోదం.
- రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో దర్యాప్తు విభాగానికి తొమ్మిది పోస్టుల మంజూరు. వీటితో పాటు మరో 21 పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం.
- చెన్నై-కడప-విజయవాడ, కడప-బెంగుళూరు, కడప-విశాఖపట్నం మధ్య విమానాలు నడుపుతున్న ఇండిగోకు మరో ఏడాది వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కొనసాగింపు.
- ఎపి వైద్య విధాన పరిషత్తును ప్రభుత్వ విభాగంలో కలిపేందుకు జారీ చేసిన ఆర్డినెన్స్‌కి మంత్రి వర్గ ఆమోదం. విశాఖ పట్టణంలో విమ్స్‌ను మెడికల్ కళాశాలగా మార్పు.
- ప్రస్తుతం ఉన్న 11 మెడికల్ కళాశాలల్లో కార్డియాలజీ, కేథలాబ్, సిటివిసి విభాగాల్లో 94 పోస్టుల మంజూరుకు ఆమోదం. ప్రతి మూడు నెలలకొకసారి నివేదిక ఇవ్వాలని సిఎం ఆదేశం.
- వైఎస్ఆర్ జిల్లా గండికోట ముంపు బాధితులకు రూ.454.6 కోట్లు. 10,231మంది కుటుంబాలకు పునరావాసం ప్యాకేజీ, ఫేజ్ 2, 3లో ముంపు బాధితుల తరహాలోనే ఫేజ్-1 బాధితులకు రూ.10 లక్షల చొప్పున ప్యాకేజీ. ఎపిఐఐసి పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలకు 352.79 ఎకరాల కేటాయింపునకు సంబంధించి 44 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు 247 పోస్టులు మంజూరు చేశారు.

కేంద్రం కనుసన్నల్లో శాంతి భద్రతలు !

(మొదటి పేజీ తరువాయి)

ఆర్డర్లను లిఖిత పూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుంది. వాటిని ఆ శాఖకు సంబంధించిన కార్యదర్శులు తమ కింది అధికారులకు పంపించాలి. వీటిలో తప్పులు ఉన్నా, మార్పులు చేయాల్సి ఉన్నా, ఆ ఫైళ్లను కార్యదర్శులు మంత్రులకు తిప్పి పంపవచ్చని తాజా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

తుది నిర్ణయం మంత్రులదే..

అదే సమయంలో విధాన నిర్ణయాలపై తుది నిర్ణయం మంత్రులదేనని ప్రతిపాదిత మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి. వివిధ అంశాలపై అధికారులకు, సంబంధిత శాఖ మంత్రికి మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తితే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకోవ్చని, అయితే, మంత్రి వ్యక్తం చేసిన అభిప్రాయమే తుది నిర్ణయమవుతుందని వీటిలో పేర్కొన్నారు. అదే విధంగా స్పీకర్‌కు, శాసన మండలి ఛైర్మన్‌కు మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైతే ముఖ్యమంత్రి నిర్ణయమే ఫైనల్ అవుతుంది.

సమాచారం మరింత రహస్యం

వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని బహిర్గతం చేయడంపై కూడా అనేక ఆంక్షలను తాజాగా ప్రతిపాదించారు. మంత్రివర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించేంతవరకు హెచ్‌ఒడిలకు కూడా తెలియచేయడానికి వీలు లేదని పేర్కొన్నారు. సచివాలయానికి సంబంధించిన ఫైళ్లను కూడా శాఖాధిపతులకు పంపించరాదన్నది ఇంకో ఆంక్షగా ప్రతిపాదించారు.

మీకోసం

వేలు తెగిన చోట వెల్లుల్లి రసాన్ని రాస్తే బాక్టీరియా చేరకుండా ఉంటుంది.

జీవన సౌరభం

ప్రపంచం మారాలని కోరుకోవడం కాదు, ఆ మార్పు మనతోనే మొదలవ్వాలి.

మంచి విద్యార్థి

ఆర్య అల్లరి విద్యార్థి .పాఠశాలకు సక్రమంగా రాకపోవడమే కాకుండా అల్లరి పనులు చేస్తూ కాలక్షేపం చేసేవాడు. ఇంటిదగ్గర తల్లిదండ్రులకు అబద్ధాలు చెప్పేవాడు. వారానికి రెండు రోజులు మాత్రమే పాఠశాలకు వచ్చేవాడు .ఇది గమనించిన క్లాస్ టీచర్ నారాయణ మాస్టర్ ఏ విధంగానైనా ఆర్యలో మార్పు తేవాలని నిర్ణయించుకున్నారు. ఒకరోజు ఆర్య పాఠశాలకు రాగానే తరగతి గదిలో విద్యార్థులు అందరి చేత చప్పట్లు కొట్టించారు. ఇది ఆర్యకు ఎంత మాత్రం అర్థం కాలేదు. విద్యార్థులందరూ కూర్చున్న తర్వాత నారాయణ మాస్టర్ మాట్లాడుతూ 'ఈరోజు నుండి క్లాస్ లీడర్‌గా ఆర్య ఉంటాడు' కాబట్టి మీరందరూ అతనికి సహకరించాలని చెప్పారు. ఇది విన్న ఆర్య చాలా ఆశ్చర్యపోయాడు. 'నువ్వు చాలా తెలివైన విద్యార్థివి. క్లాస్‌లో విద్యార్థుల నోటుబుక్కులు జమ చేయడం, ఖాళీ సమయంలో తరగతిని నిశ్శబ్దంగా ఉంచడం, వారిచేత రాత పనులు పూర్తి చేయించడం నీ బాధ్యత. ఈ బాధ్యతలను సక్రమంగా పూర్తి చేస్తే నువ్వు మంచి విద్యార్థి అని ఉపాధ్యాయులందరూ మెచ్చుకుంటారు' అని మాస్టారు చెప్పగానే, సరేనన్నాడు ఆర్య.

మరుసటి రోజు నుండి ఆర్య ప్రతిరోజు పాఠశాలకు వస్తూ, మిగిలిన విద్యార్థుల చేత హోంవర్క్, రాత పనులు పూర్తి చేయించాడు. క్రమక్రమంగా ఆర్య అల్లరి తగ్గిపోయి మంచి విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు. తను అప్పజెప్పిన బాధ్యతలు ఆర్య సక్రమంగా నిర్వర్తించడం చూసిన నారాయణ మాస్టర్ ఆర్యతో 'నీలో ఈ మార్పు రావడానికే నిన్ను క్లాస్ లీడర్‌గా నియమించాను. నా ప్రయత్నం వృధా కాలేదు అంటూ విద్యార్థులందరి చేత చప్పట్లతో అభినందనలు తెలియజేశారు.

- యాడవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట.

బొమ్మ గీయండి

పిల్లలూ ఈ రోజు మనం చాలా తేలికగా ఏనుగు పిల్ల బొమ్మ ఎలా గీయాలో నేర్చుకుందామా..



నేను గీసిన బొమ్మ



పాలడుగు రేహాన్ నాగ్,
ఆరో తరగతి,
నలంద విద్యానికేతన్,
విజయవాడ,
ఎన్టీఆర్ జిల్లా .

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అల్లర్ల మంటల్లో ... 'ఆమె' అదనపు బాధిత !



కులం, మతం, జాతుల పేరుతో ఎక్కడ ఏ విధ్వంసం జరిగినా ఆమే లక్ష్యమవుతుందని అనేకసార్లు నిరూపితమైంది. గుజరాత్, ముజఫర్‌నగర్, ఢిల్లీ ఎక్కడ అల్లర్లు జరిగినా ఆమే బలౌతోంది. అయితే దాడులు, లూటీలు, హత్యలతో రెండునెలలుగా రగిలిపోతున్న మణిపూర్ హింసలో మాత్రం ఇంతవరకు ఎక్కడా ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడం లేదు. కానీ, వాస్తవం వేరేలా ఉంది. అల్లర్లు మొదలైన రెండో రోజే వాటి తీవ్రతను పెంచేలా కొంతమంది సృష్టించిన తప్పుడు వార్తల ప్రభావంతో కుకీలు, మెయితీల తెగకు చెందిన మహిళలు దారుణ అత్యాచారానికి, హత్యలకు గురౌతున్నారు. అయితే, ఏ ఒక్క మహిళా తనపై జరిగిన దారుణాన్ని బయటపెట్టడం లేదు. మన సమాజంలో ఇది మహిళల గౌరవానికి భంగం కలిగించే అంశంగా భావించటం, అక్కడి అధికారులు నిందితులకు కొమ్ముకాస్తారనే భయం ... నిజాలు బయట రాకుండా అడ్డుపడుతున్నాయి.

మణిపూర్‌లో అల్లర్లు మొదలైన కొన్ని గంటల వ్యవధిలోనే.. ఆ హింసను, దాడులను తీవ్రం చేయాలన్న లక్ష్యంతో కొంతమంది తప్పుడు వార్తలు సృష్టించారు. ఓ ప్లాస్టిక్ సంచిలో కుక్కబడిన యువతి శవాన్ని చూపిస్తూ.. అది కుకీ పురుషుల దాడిలో దారుణంగా అత్యాచారానికి గురైన మెయితీ తెగకు చెందిన నర్సింగ్ విద్యార్థిని అన్న వీడియో ఇందులో ఒకటి. నిజానికి అది తప్పుడు వార్త. 2022లో ఢిల్లీలోతల్లిదండ్రులచే చంపబడిన యువతి సంఘటనకు సంబంధించిన వీడియో అది. కానీ, ఈ తప్పుడు వార్త జన బాహుళ్యంలోకి వెళ్లిపోయింది. ఇది రెండు తెగలకు చెందిన మహిళలపై ప్రతీకార దాడులకు ప్రేరణ అయింది.

ప్రతీకార దాడులే..

బిష్ణుపూర్ జిల్లా తౌబుల్ గ్రామ శివారు పంట పొలంలో 40 ఏళ్ల మహిళను ఈడ్చుకెళ్లి ఓ మూక అత్యాచారానికి తెగబడింది. ఆ బృందంలో 15 ఏళ్ల మైనర్ బాలుడు కూడా ఉన్నాడు. 'వారంతా మద్యం తాగి వున్నారు. మీ పురుషులు మా మహిళలకు చేసిన గతే మీకు కూడా పడుతుంది. ప్రతీకారం తీర్చుకునేదాకా ఎవరినీ వదిలిపెట్టం' అంటూ వారంతా గట్టిగా అరుస్తూ నాపై పడ్డారు' అని చెబుతున్నప్పుడు భయంతో ఆమె మాటలు తడబడుతున్నాయి. మే 6.. కంగ్పోక్పి జిల్లా ఫైతాయించింగ్ గ్రామంలో 45 ఏళ్ల వితంతువును అతి దారుణంగా అత్యాచారం చేసి చంపేశారు. మే 15న 18 ఏళ్ల కిమ్‌ను కిడ్నాప్ చేసి తీసుకెళ్లి ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశారు. తుపాకీతో బెదిరించి అత్యాచారం చేశారు.

అలైస్, మేరీ (పేర్లు మార్చబడ్డాయి) ఇంఫాల్‌లో ఓ కారు వాష్ పార్క్‌లో పనిచేసేవారు. వారి తల్లిదండ్రులు మాత్రమే, తమ బిడ్డలను దారుణంగా అత్యాచారం చేసి చంపేసారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పుడు వార్త వైరల్ అయిన కొన్ని గంటల్లో వ్యవధిలోనే ఈ ఇద్దరు యువతులూ అత్యాచారానికి గురయ్యారు. తమను వెంటాడుతూ వస్తున్న గుంపు నుంచి రక్షించుకునేందుకు వారు కార్ వాష్ షెడ్డులో దాక్కున్నారు. వెంటాడిన వ్యక్తులు ఆ ఇద్దరినీ బలవంతంగా లాక్కెళ్లి ఓ గదిలో కొన్ని గంటలపాటు బంధించి, అఘాయిత్యానికి పాల్పడ్డారు. జుట్టంతా కత్తిరించి, తీవ్రంగా బాధించి, చంపి, రక్తపు మడుగులో వదిలేసి పోయారు.

మే 15 సాయంత్రం.. 18 ఏళ్ల కుకీ యువతి.. ఓ ముస్లిం కుటుంబంలో పని చేస్తోంది. ఆ రోజు ఎటిఎం సెంటర్‌కు వెళ్లేందుకు బయటికి వచ్చింది. అప్పుడు నల్ల టీషర్టులు ధరించిన ఓ మూక బలవంతంగా ఆమెను తమ కారులో ఎక్కించుకుని ఊరంతా తిప్పారు. చేతులు కట్టేసి, కళ్లు మూసేసి దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఆమె లేని శక్తినంతా కూడదీసుకుని వారిపై ఎదురుతిరిగింది. ఆ దుండగులు ఓ కొండ ప్రాంతం నుంచి ఆమెని కిందికి తోసేశారు. మూడు రోజుల తర్వాత ఆమె తీవ్ర గాయాలతో పునరావాస కేంద్రానికి

చేరుకుంది.

సుమోటో అవకాశం లేదు..

'మేము ఈ అత్యాచార వార్తలను వింటూనే ఉన్నాం. ఫిర్యాదులు అందకుండా మేం స్పందించలేం. రెండు వర్గాల నుండి ఆరోపణలు ఉన్నా.. సుమోటోగా తీసుకునే అవకాశం మాకు లేదు' అని బెదిరింపుల భయంతో పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ పోలీసు ఉన్నతాధికారి అంటున్నారు. రెండు నెలలుగా జరుగుతున్న హింస.. వందలాది మంది మృత్యువాత, వేలాదిమంది నిరాశ్రయుల మధ్య.. పునరావాస కేంద్రాలకు తరలివస్తున్న ప్రజల్లో దాడులు తాలుకూ భయంకర పరిస్థితులు తమపై జరిగిన లైంగిక హింసను వెనకపట్టు చేస్తున్నాయి' అంటున్నారు ఆ అధికారి.

ప్రస్తుతం మణిపూర్ వ్యాప్తంగా జరుగుతున్న విధ్వంసంలో ఎక్కడో ఓ చోట.. ఏదో మహిళలపై ప్రతీకార దాడులు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఎవ్వరూ నోరు మెదపడం లేదు. కారణమేదైనా సరే ... మనుషులపై మనుషులు దాడి చేసుకోవడం ఒక అనాగరికమైతే ... మహిళలపై ప్రతీకార చర్యకు పాల్పడే ఆలోచన అత్యంత కిరాతకం.

ఎవరూ ఫిర్యాదు చేయడం లేదు..

దాడులకు గురౌతున్న మహిళలెవరూ పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. 'ఇది చాలా అవమానకరం. తమపై జరుగుతున్న లైంగిక దాడులను బహిర్గతం చేయకపోవడం నిజాన్ని శాశ్వతంగా సమాధిచేయడమే' అని మణిపూర్‌కి చెందిన న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఆ మహిళలు స్పందించకపోయినా ఆ దారుణాలను ప్రత్యక్షంగా చూసినవారు, స్పందించిన వారు ఎంతోమంది పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. వారు చెప్పిన విషయాలను బట్టే ఈ దారుణాలు వెలుగు చూశాయి. ఒక్క పునరావాస కేంద్రంలోనే ఆరుగురు కుకీ మహిళలు బాధితులుగా ఉన్నారు. కంగిపోక్పి నుండి వచ్చి తలదాచుకుంటున్న 18 ఏళ్ల యువతికి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు ఆమె అత్యాచారానికి గురైందని తేలింది. అలాగే 22 ఏళ్ల వైద్య విద్యార్థిని తనపై జరిగిన దాడి అసత్య ప్రచారమని వాదించింది. కానీ, ఆమె బాధితురాలు.

బెంగాల్ మారుతోంది..!

- హింసాకాండను ప్రతిఘటించి స్థానిక ఎన్నికల్లో వామపక్షాలకు ఆదరణ
- 2021 తర్వాత క్రమంగా తగ్గుతున్న బిజెపి బలం
- బెదిరింపులు, గూండాగిరితో తృణమూల్ ఆధిపత్యం



కొల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి క్రమంగా మారుతోంది. తృణమూల్, బిజెపి పన్నాగాలను ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారు. ఈ నెల 8న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు చూస్తే ఇదే విషయం అర్థం అవుతుంది. 2021 తర్వాత జరిగిన వివిధ ఎన్నికల్లో సిపిఎం, ఇతర వామపక్షాలతో పాటు కాంగ్రెస్, ఐఎస్ఎఫ్ వంటి పార్టీల బలం క్రమంగా పెరుగుతోంది. బిజెపి ఓటింగ్ శాతం క్రమంగా తగ్గిపోతోంది.

తృణమూల్ కాంగ్రెస్ గూండాలతో పోలీసులు జట్టుకట్టి ఈ ఎన్నికల్లో హింసాకాండ సృష్టించినా, పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడినా ప్రజలు తమ శక్తిమేరా ప్రతిఘటించి వామపక్షాలను ఆదరించారు. గతంలో పోలిస్తే వివిధ ఎన్నికల్లో వామపక్షాలు, కాంగ్రెస్ క్రమంగా బలం పుంజుకుంటున్నాయి.

ఆధిపత్యం నిలుపుకున్న అధికార తృణమూల్ కాంగ్రెస్

ఈ నెల 8న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాల్జేసిలా అనేక అక్రమాలకు పాల్పడిన అధికార తృణమూల్ కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని నిలుపుకుంది. బుధవారం సాయంత్రం 7.30 ప్రాంతం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయం విడుదల చేసిన వివరాల ప్రకారం.. మొత్తం 63,229 గ్రామ పంచాయతీ స్థానాల్లో సగానికి పైగా స్థానాల్లో గెలుపొందింది. 34,913 గ్రామ పంచాయితీ స్థానాల్లో విజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్ మరో 607 స్థానాల్లో ముందజలో ఉంది. తృణమూల్‌తో కుమ్మక్కు రాజకీయాలు సాగించిన బిజెపి 9,722 సీట్లలో గెలుపొంది..మరో 150 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల నాటి ఫలితాలతో పోల్చి చూస్తే బిజెపి ఓటింగ్ శాతం బాగా తగ్గిపోవడం గమనార్హం.

సిపిఎం, కాంగ్రెస్ 6500 స్థానాల్లో విజయం సాధించాయి. వీటి బలం గతంతో పోలిస్తే క్రమంగా పుంజుకుంటూ వస్తోంది. సిపిఎం 2,938 సీట్లలో విజయం సాధించి 67 స్థానాల్లో ముందంజలో ఉంది. కాంగ్రెస్ 2,543 స్థానాల్లో గెలుపొది..మరో 66 స్థానాల్లో ముందంజలో కొనసాగుతోంది.

పంచాయతీ సమితి : మొత్తం 9,728 పంచాయతీ సమితి స్థానాలకు ఎన్నికలు జరగగా తృణమూల్ కాంగ్రెస్ 6,430 స్థానాల్లో గెలుపొందింది. మరో 195 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. బిజెపి 982 సీట్లలో విజయం సాధించి 54 చోట్ల ముందంజలో ఉంది. కాగా సిపిఎం 176 స్థానాలను గెలుపొంది మరో 15 స్థానాల్లో ముందంజలో ఉంది. కాంగ్రెస్ 266 స్థానాలను గెలుపొంది..6 చోట్ల ముందంజలో ఉంది.

జిల్లా పరిషత్ : మొత్తం 928 జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగగా తృణమూల్ కాంగ్రెస్ 674 స్థానాల్లో గెలుపొంది 149 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. బిజెపి 21 స్థానాల్లో గెలుపొందింది. కాగా సిపిఎం 2 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలుపొంది మరో 5 స్థానాల్లో ముందంజలో ఉంది.

యుసిసి అనవసరం !

లా కమిషన్‌కు ఐద్వా మెమోరాండం

న్యూఢిల్లీ : ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి)కి ఇప్పుడు అనవసరమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) తేల్చి చెప్పింది. ఈ మేరకు బుధవారం లా కమిషన్ సభ్య కార్యదర్శికి ఐద్వా ఒక మెమోరాండం అందచేసింది. యుసిసి అవసరంపై మరోసారి అభిప్రాయాలు తెలియచేయాల్సిందిగా కోరుతూ గత నెల 14న లా కమిషన్ జారీ చేసిన పబ్లిక్ నోటీసును దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా కోటికిపైగా సభ్యత్వం కలిగిన ఐద్వా తరపున ఈ మెమోరాండాన్ని అందచేసినట్లు ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు పి.కె.శ్రీమతి, మరియం ధావలె, న్యాయ సలహాదారు కీర్తి సింగ్‌లు పేర్కొన్నారు.

అన్ని మతాలకు చెందిన కమ్యూనిటీల్లోనూ పితృస్వామ్య భావజాలంతో కూడిన, వివక్షాపూరితమైన పర్సనల్ చట్టాల భారంతో శతాబ్దాల తరబడి మన దేశంలో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం ఏకరీతి (యూనిఫామ్) చట్టాలు తెచ్చినంత మాత్రాన మహిళలకు సమాన హక్కులు లభించవని, ఈ చట్టాల్లో వివిధ స్థాయిల్లో అంతర్లీనంగా వున్న వివక్షను అవి రూపుమాపలేవని అందువల్ల యుసిసికి తాము అనుకూలం కాదని ఐద్వా తెలిపింది. యూనిఫామిటీ (ఏకరూపత) అంటే సమానత్వం కాదు, మహిళలకు సమానత్వం, న్యాయంతో దీన్ని సరిపోల్చలేం. భారతదేశంలో ఈనాడు ఏకరూపత అన్నది అవసరమూ కాదు, వాంఛనీయం కాదని తాము అభిప్రాయపడుతున్నామని వారు పేర్కొన్నారు.

ఇతర సంస్కరణలతో పాటు, హిందూ వారసత్వ చట్టంలో, క్రైస్తవులకు సంబంధించి భారత విడాకుల చట్టంలో సంస్కరణలు తీసుకురావడానికి చురుకుగా కృషి చేస్తోంది. అలాగే మూడుసార్లు తలాక్ చెప్పి విడాకులివ్వడానికి కూడా వ్యతిరేకంగా ప్రచారం చేస్తోంది. వివిధ కమ్యూనిటీల సభ్యులతో ముఖ్యంగా ఈ కమ్యూనిటీలకు చెందిన మహిళలతో సంప్రదింపులు జరపడంతో పాటూ ఈ సంస్కరణల యత్నాలను కొనసాగించాం. పర్సనల్ చట్టాల్లో అంతరం వున్నపుడు లేదా మహిళలకు న్యాయం చేయడానికి ఇటువంటి చట్టాలు తీసుకురావాల్సిన అవసరమున్నపుడు ప్రతి కమ్యూనిటీలోనూ సంస్కరణలకు మద్దతిస్తూ, ఉమ్మడి చట్టాలు తీసుకురావడానికి రెండంచెల వ్యూహాన్ని ఐద్వా పాటిస్తోందని ఐద్వా ఆ మెమోరాండంలో పేర్కొంది.

యుసిసిపై 21వ లా కమిషన్ తన అభిప్రాయాలను విస్పష్టంగా వ్యక్తం చేసినా కూడా మళ్ళీ 22వ లా కమిషన్ ఈ అంశాన్ని పరిశీలించడం ఆశ్చర్యకరంగా వుందని ఐద్వా నేతలు పేర్కొన్నారు. 2018లో 21వ లా కమిషన్ కూడా ఉమ్మడి సివిల్ కోడ్ ప్రస్తుతం అవసరమూ లేదు, వాంఛనీయమూ కాదు అని చెప్పిన విషయాన్ని వారు ఆ మెమోరాండంలో గుర్తు చేశారు.

కుటుంబ చట్టాలు లేని రంగాల్లో బహుళ కుటుంబ చట్టాలు (ప్లూరల్ ఫ్యామిలీ లాస్), ఉమ్మడి చట్టాలు రెండూ వున్న సుసంపన్నమైన సాంప్రదాయం భారత్‌కు వుంది. వరకట్న నిరోధక చట్టం, సతి అమలు (నిరోధక) చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, గృహ హింస నుండి మహిళలను కాపాడే చట్టం ఇవన్నీ ఉమ్మడి చట్టాలు, అన్ని కమ్యూనిటీలకు వర్తిస్తాయి. అలాగే కుల దురంహకారం పేరుతో జరిగే హత్యలు, నేరాలను నిరోధించే చట్టం కూడా చేయాలి, అత్తింటివారి ఆస్తిపై సమాన హక్కు వుండేలా చట్టం తీసుకురావాలి. అదే సమయంలో, ఆయా కమ్యూనిటీల్లోని మహిళల, మహిళా ఉద్యమాల ప్రతినిధుల అభీష్టానుసారం పర్సనల్ చట్టాల్లో సంస్కరణలు తీసుకురావాలని కోరింది.

యుసిసిని తీసుకురావాలని ప్రభుత్వం నిశ్చయించింది కాబట్టి కేవలం ఆ కారణంతోనే ఈ అంశాన్ని లా కమిషన్ పున:పరిశీలించవద్దంటూ ఐద్వా ఆ మెమోరాండంలో విజ్ఞప్తి చేసింది. ఈ రంగంలో తమకు వున్న అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని, లా కమిషన్ పిలిచిన రోజు తాము కూడా వెళ్ళి మౌఖికంగా సాక్ష్యాధారాలు అందచేయాలనుకుంటున్నట్లు ఐద్వా నేతలు తెలిపారు. ఈ అంశంతో సంబంధముండే మహిళా సంఘాలు, ఇతర గ్రూపులు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని లా కమిషన్ వారితో కూడా విస్తృతంగా చర్చలు జరపాలని కోరారు. ముఖ్యంగా మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన మహిళలతో మాట్లాడాలని, అలాగే గిరిజన మహిళలతో మాట్లాడాలని ఆ తర్వాతనే యుసిసిపై సిఫార్సు చేయడానికి నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

బౌలర్ల హవా..

అశ్విన్‌కు నాలుగు వికెట్లు

వెస్టిండీస్-137/8

డొమినికా: వెస్టిండీస్ పర్యటనలో భాగంగా బుధవారం నుంచి ప్రారంభమైన తొలి టెస్ట్‌లో టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రాణించాడు. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన విండీస్‌కు అశ్విన్ దెబ్బకు కుదేలైంది. అశ్విన్(4/49), జడేజా (2/29) స్పిన్ దెబ్బకు టీ విరామ సమయానికి 58 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 137పరుగులు చేసింది. ఓపెనర్లు బ్రాత్‌వైట్ (20), చంద్ర పాల్(12), రోమన్(2), బ్లాక్‌వుడ్(14) నిరాశపరిచారు. దీంతో వెస్టిండీస్ జట్టు 68పరుగు లకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

అశ్విన్ రికార్డు..

టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో తండ్రీ కొడుకులను ఔట్ చేసిన తొలి భారత బౌలర్‌గా రికార్డును సాధించాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో ఆ జట్టు ఓపెనర్ తేజ్ నారయణ్ చంద్రపాల్(12)ను క్లీన్ బౌల్డ్ చేసిన అశ్విన్ ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. 2011 వెస్టిండీస్ పర్యటనలో తేజ్ నారాయణ్ తండ్రి, మాజీ క్రికెటర్ శివనారాయణ్ చంద్రపాల్‌ను అశ్విన్ ఔట్ చేశాడు. క్రికెట్ చరిత్రలో భారత్ తరఫున మరే బౌలర్ ఈ ఘనతను అందుకోలేదు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన నాలుగో బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. అతని కన్నా ముందు టెస్ట్ క్రికెట్‌లో ఇయాన్ బోథమ్, వసీం అక్రమ్, మిచెల్ స్టార్క్ ఈ ఫీట్ సాధించారు. అలాగే అశ్విన్ టెస్ట్ క్రికెట్‌లో క్లీన్ బౌల్డ్ ద్వారా అత్యధిక వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు అశ్విన్ 95 క్లీన్ బౌల్డ్‌లు చేశాడు. ఈ క్రమంలో అనిల్ కుంబ్లే(94) కపిల్ దేవ్(88), మహమ్మద్ షమీ(66)లు ఆ తర్వాత ఉన్నారు.

సెమీస్‌కు సబలెంక, జబీర్

పురుషుల సింగిల్స్‌లో అల్కరాజ్, మెద్వదెవ్ కూడా..

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి ట్యునీషియాకు చెందిన 6వ సీడ్ ఓన్స్ జబీర్, రష్యాకు చెందిన 2వ సీడ్ అర్యానా సబలెంకా ప్రవేశించారు. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ పోటీల్లో జబీర్.. 3వ సీడ్ ఎలేనా రైబకినా(కజకిస్తాన్)పై, సబలెంకా అమెరికాకు చెందిన 25వ సీడ్ కీస్‌పై విజయం సాధించారు. తొలి క్వార్టర్‌ఫైనల్లో సబలెంకా 6-2, 6-4తో వరుససెట్లలో కీస్‌ను చిత్తుచేయగా.. ఉత్కంఠ పోరులో సబీర్ 6-7(5-7), 6-4, 6-1తో రైబకినాను ఓడించింది. సబీర్ గత ఏడాది వింబుల్డన్, యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ రన్నరప్ కాగా.. ఈ ఏడాది జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది. ఇక సబలెంకా ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను చేజిక్కించుకోగా.. 2021లో వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ సెమీస్‌కు చేరింది.

ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లోకి టాప్‌సీడ్, స్పెయిన్ యువ కెరటం కార్లోస్ అల్కరాజ్‌తోపాటు 3వ సీడ్, రష్యాకు చెందిన డానియేల్ మెద్వదెవ్ ప్రవేశించారు. అల్కరాజ్ 7-6(7-5), 6-4, 6-4తో 6వ సీడ్ రూనే(డెన్మార్క్)ను, మెద్వదెవ్ 6-4, 1-6, 4-6, 7-6(7-5), 6-1తో అమెరికాకు చెందిన అన్‌సీడెడ్ ఆటగాడు క్రిస్టోఫర్‌పై చెమటోడ్చి నెగ్గాడు.

సెమీస్‌కు బొప్పన్న జోడీ

పురుషుల డబుల్స్ సెమీఫైనల్లోకి 6వ సీడ్, రోహన్ బొప్పన్న(భారత్)-ఎబ్డెన్(ఆస్ట్రేలియా) జోడీ ప్రవేశించింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో బొప్పన్న-ఎబ్డెన్ 6-7(5-7), 7-5, 6-2తో నెదర్లాండ్స్‌కు చెందిన గ్రీక్స్‌పోర్-స్టెవెన్స్ జోడీని చిత్తుచేసింది. తొలి సెట్‌ను టై బ్రేక్‌లో కోల్పోయిన బొప్పన్న జోడీ... ఆ తర్వాత వరుసగా రెండు సెట్‌లను చేజిక్కించుకొని మ్యాచ్‌ను ముగించింది. కెరీర్‌లో ఆఖరి వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ డుతున్న బొప్పన్న కెరీర్‌లో మూడోసారి ఈ టోర్నమెంట్ సెమీస్‌కు చేరాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68